Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, 19 జూలై, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పహల్గాం ఉగ్రదాడి.. టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

వాషింగ్టన్ : పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ దాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ '( టీఆర్ఎఫ్ )ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. టీఆర్ఎఫ్ అనేది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న 'లష్కరే తయిబా ముసుగు సంస్థ అని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. "మా జాతీయ భద్రతా ప్రయోజనాలను కాపాడడం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, పహల్గాం దాడికి న్యాయం కోసం అధ్యక్షుడు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇదే మా పరిపాలన నిబద్ధతను చెబుతోంది" అని రూబియో తెలిపారు. 'ది రెసిస్టెంట్ ఫ్రంట్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థ (ఎఫ్‌టిఒ)గా , ప్రత్యేకంగా నియమితమైన గ్లోబల్ టెర్రరిస్టు (ఎస్‌డిజిటి) ఆర్గనైజేషన్‌గా అమెరికా గుర్తిస్తున్నట్టు పేర్కొన్నారు. 2008 ముంబై ఉగ్రదాడి తర్వాత భారత్‌లో చోటు చేసుకున్న దాడుల్లో పహల్గాం ఘటనే అతిపెద్దదని అధికారిక ప్రకటనలో మార్క్ రూబియో వెల్లడించారు. భారత భద్రత దళాలపై గతంలో జరిగిన పలు దాడులకు టీఆర్ఎఫ్ బాధ్యత వహించిందని పేర్కొన్నారు.

# రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేయండి

**ఏపీ సీఎం చంద్రబాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**రోజుకు 3 టీఎంసీలు తీసుకునే ఆ ప్రాజెక్టు విషయంలో ఉదారత చూపండి**

**పాలమూరు ప్రాజెక్టులు అడ్డుకోకుండా పూర్తి చేసేందుకు సహకరించండి**

**మీరు బాధ్యతగా ఉండండి.. మమ్మల్ని బతకనివ్వండి.. మీ మేలు మరిచిపోం**

**మేం విజ్ఞప్తులు చేస్తాం.. వినకుంటే ఎలా పోరాడాలో తెలుసు**

**నేను రెండున్నరేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయిస్తా**




నాగర్‌కర్నూల్: 'ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేస్తున్నా.. పాలమూరు ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. పాలమూరు%-%రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసుకునేందుకు సహకరించండి. ఈ ప్రాజెక్టులను అడ్డుకోవడం న్యాయమా? ఒకనాడు పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నామని మీరు చెప్పారు. మీరు బాధ్యతగా ఉండి, మమ్మల్ని బతకనివ్వండి. మా ప్రాజెక్టులను పూర్తి చేసుకోనివ్వండి. ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ శ్రీశైలం బ్యాక్‌వాటర్ నుంచి 4 టీఎంసీల నీరు తీసుకునేది..ఇప్పుడు 9.5 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు ప్రాజెక్టులు పెట్టుకున్నరు. రోజుకు 3 టీఎంసీలు తీసుకునే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేసి ఉదారత చూపండి. రెండు తెలుగు రాష్ట్రాలను, తెలుగువారిని సమానంగా అభివృద్ధి చేయాలన్న మీ ఆలోచన నిజమైతే రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేయండి. పాలమూరు ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు సహకరించండి. పాలమూరు బిడ్డలం మీ మేలు మర్చిపోం. మేం విజ్ఞప్తులు చేస్తాం. వినకపోతే ఎలా పోరాటం చేయాలో పాలమూరు బిడ్డలకు తెలుసు. పాలమూరు ప్రాజెక్టులను రెండున్నరేళ్లలో పూర్తిచేసేలా నేను బాధ్యత తీసుకుంటా..' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో రూ.200 కోట్లతో చేపట్టనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఇక్కడి మదనగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు.

**మేం అన్నం పెడితే.. నువ్ సున్నం పెట్టావు..**

'పాలమూరు నుంచి 2009లో ఎంపీగా గెలిచిన కేసీఆర్ ఈ ప్రాంతానికి చేసింది, ఇచ్చింది ఏంటో చెప్పాలి. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరుకు వలస వస్తే ఇక్కడి బిడ్డలు భుజాలపై పెట్టుకున్నారు. పదేళ్ల కాలం పాటు సీఎంగా ఉన్నా పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు? ఉమ్మడి రాష్ట్రంలో కన్నా కేసీఆర్ పాలనలోనే పాలమూరుకు అన్యాయం జరిగింది. పాలమూరు బిడ్డలు అన్నం పెడితే, కేసీఆర్ వారికి సున్నం పెట్టారు. పాలమూరు బిడ్డ సీఎం అయితే కేసీఆర్‌కు దు:ఖం వస్తోంది. 2034 వరకు ఇంకో పదేళ్ల పాటు పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటారు. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పాలమూరు, కల్వకుర్తి, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను

(మిగతా 2వ పేజీలో)

## నాగర్‌కర్నూల్ జిల్లా జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన



# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం

**కంటోన్మెంట్, బోయిన్‌పల్లిలో అత్యధికంగా 11.5 సెం.మీ..**

**వాగుల్ని తలపించిన రోడ్లు.. ఫ్లైఓవర్లపైనా వరద ప్రవాహం**

**స్తంభించిన ట్రాఫిక్.. గంటలకొద్దీ నిలిచిపోయిన వాహనాలు**

**రంగంలోకి జీహెచ్ఎంసీ, హైడ్రా, జలమండలి, ఎమర్జెన్సీ బృందాలు**

**పూర్తిగా మునిగిన ప్యాట్నీనగర్..**

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో శుక్రవారం మధ్యాహ్నం తర్వాత రెండు, మూడు గంటల పాటు కురిసిన అతి భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. నాలాలు, డ్రైనేజీలు ఉప్పొంగి ప్రవహించాయి. రోడ్లన్నీ వాగుల్ని తలపించాయి. ఫ్లైఓవర్లపై సైతం వరద ఏరులా ప్రవహించింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. పలు ప్రధాన రహదారుల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది. కొన్నిచోట్ల వరద ఉధృతికి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, తోపుడు బండ్లు కొట్టుకు పోయాయి. నగరం నలుమూలలా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. కంటోన్మెంట్, బోయిన్‌పల్లి ప్రాంతాల్లో అత్యధికంగా 11.5 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు ప్రాంతాల్లో 6 సెం.మీ పైగా వర్షం కురిసింది. ఉద్యోగాలకు, స్కూళ్లు, కాలేజీలకు వెళ్లిన వారు నరకయాతన పడ్డారు. రోడ్లపై మోకాలిలోతు నీళ్లు ప్రవహిస్తుండటంతో మెట్రో స్టేషన్లు, ఫ్లైఓవర్ల కింద, పెట్రోల్ బంకులు వద్ద గంటల కొద్దీ తలదాచుకున్నారు.

**ఎటు చూసినా వరదే..**

హైదరాబాద్‌లోని మాదాపూర్ నెక్టార్ గార్డెన్ వద్ద, ఎల్‌బీనగర్, మలక్‌పేట, మూసారంబాగ్, చైతన్యపురి ప్రాంతాల్లో రోడ్లపై వరద వాగుల్ని తలపించింది. షేక్‌పేట్, ఖాజాగూడ, రాయదుర్గం,

(మిగతా 2వ పేజీలో)

# విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికే తలమానికం

**రాష్ట్రంలో నిరంతర విద్యుత్ వెలుగులకు**

**నాటి కాంగ్రెస్ ముందుచూపే కారణం**

**డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా**

**అన్ని జలవిద్యుత్ యూనిట్లను వినియోగంలోకి తేవాలి**

**ఎపి ప్రాజెక్టులకు సహకరించిన బిఆర్ఎస్ ప్రభుత్వం**

**గత సర్కార్ తప్పిదాలకు మూల్యం చెల్లిస్తున్నాం**

**సాగర్ పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



హాలియా: విద్యుత్ రంగంలో దేశానికే తెలంగాణ దిక్సూచి అని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. నేడు తెలంగాణలో నిరంతర విద్యుత్ వెలుగులకు.. నాటి కాంగ్రెస్ ముందు చూపే కారణమన్నారు. కెసిఆర్ ప్రభుత్వ నిర్ణయా లు రాష్ట్రానికి భారంగా మారాయని ఆరోపించారు. గత పాలకులు చేసిన తప్పిదాలకు నే డు తమ ప్రభుత్వం మూల్యం చెల్లిస్తోందని అన్నారు. శ్రీశైలంపై ఎపి ప్రభుత్వం ప్రాజెక్ట్ లు కడుతుంటే అడ్డుకోకుండా గత ప్రభు త్వం సహకరించిందని మండిపడ్డారు. ఆనా డు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాటాలు చేశామని గుర్తుచేశారు. ఆనాడు కెసిఆర్, హరీశ్‌రావు, కెటిఆర్ తప్పులు చేసి వాటిని ఇప్పుడు తమ పై రుద్దాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని అ న్నారు.ప్రజలకు అంతరాయం లేకుండా క రెంట్ అందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో డిమాండ్‌కు తగ్గట్లుగా విద్యుత్ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతేడాది మార్చి 24న 308.45 మిలియన్ యూనిట్ల కరెంట్ సరఫరా చేయగా..ఈ ఏడాది 18 మార్చిన 335 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేసినట్లు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఇదే అత్యధికమని భట్టి చెప్పారు. గత ఏడాది మార్చి 8 న 15,497 మెగావాట్ల

(మిగతా 2వ పేజీలో)



# ఇంజనీరింగ్‌లో 77,561 సీట్ల భర్తీ

**82 కాలేజీల్లో వంద శాతం సీట్ల కేటాయింపు**

**ఇంకా మిగిలిపోయిన సీట్లు 5,493**

**ఆప్షన్లు ఇచ్చినా సీట్లు రానివారు 16,793 మంది**

**సీట్ల కేటాయింపు..తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం**

హైదరాబాద్: ఇంజనీరింగ్ తొలివిడత కౌన్సెలింగ్‌లో 77,561 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 5,493 సీట్లు మిగిలిపోయాయి. 82 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండాయి. 6,083 మందికి ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు వచ్చాయి. తక్కువ ఆప్షన్లు ఇవ్వడం వల్ల 16,793 మంది సీట్లు పొందలేకపోయారు. ఈఏపీసెట్ మొదటి విడత సీట్ల కేటాయింపు శుక్రవారం చేపట్టారు. ఆ వివరాలను సాంకేతిక విద్య విభాగం వెల్లడించింది. రాష్ట్రంలో 172 కాలేజీల్లో 83,054 ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. వీటి కోసం 94,354 మంది విద్యార్థులు 59,31,279 ఆప్షన్లు ఇచ్చారు. ఈసారి కొత్తగా మాక్ సీట్ల కేటాయింపు చేపట్టారు. దీని తర్వాత విద్యార్థులు ఆప్షన్లు మార్చుకున్నారు. మాక్‌తో పోలిస్తే

(మిగతా 2వ పేజీలో)

## సీఎం సీటుకు ఎసరు పెడతారన్న భయంతో

# మంత్రుల ఫోన్లూ రేవంత్ ట్యాపింగ్

**లై డిటెక్టర్ టెస్టుకు వచ్చే దమ్ముందా?: కేటీఆర్**

**నీ సీఎం సీటుకు ఎసరు పెడుతరన్న భయంతో**

**భట్టి, పొంగులేటి, ఉత్తమ్ ఫోన్లూ ట్యాప్ చేస్తున్నవ్**

**లోకేశ్‌ను కలవలేదు.. ఒకవేళ కలిసినా తప్పేంది?**

**బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు అన్యాయం**

**కొడంగల్ లిఫ్ట్ పనుల్లో సగం మంత్రి పొంగులేటికి..**

**మిగిలిన సగం పనులు ఈస్ట్ ఇండియా కంపెనీకి!**

**రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్**



ఖమ్మం, జూలై 18 : తన సీఎం సీటుకు ఎసరు పెడతారన్న భయంతో డిప్యూటీ సీఎం భట్టి, మం త్రులు పొంగులేటి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల ఫోన్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్యాప్ చేయిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. వాళ్ల ఫోన్లను ట్యాప్ చేయడం లేదని రేవంత్‌రెడ్డి తన మనువడిపై ఒట్టేసి చెప్పగలడా? అని నిలదీశారు. 'రాష్ట్రంలోని వేలాదిమంది నాయకుల ఫోన్లు ట్యాప్ చేస్తున్నది వాస్తవమో కాదో లైడిటెక్టర్ ముందు కూర్చొని చెప్పే దమ్ము రేవంత్‌కు ఉన్నదా?' అని ప్రశ్నించారు. 50 సార్లు ఢిల్లీకి పోయిన ముఖ్యమంత్రి రాష్ట్రానికి 50 పైసలు కూడా తేలేదని ఎద్దేవాచేశారు. హామీలు అమలు చేయడం రేవంత్ వల్ల కాదని, చర్చకు వచ్చే దమ్ము లేదని ధ్వజమెత్తారు. ఖమ్మంలోని తెలంగాణభవన్‌లో కేటీఆర్ శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏపీ మంత్రి లోకేశ్‌ను తాను కలవలేదని స్పష్టంచేశారు. ఒకవేళ కలిస్తే తప్పేమున్నదని ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వం పెట్టిన మీటింగ్‌కు వెళ్లేది లేదని, చంద్రబాబు చెప్పినట్టు కేంద్రం వింటున్నదని మొన్నటి ఢిల్లీ మీటింగ్‌కు 48 గంటల ముందు డైలాగులు కొట్టిన రేవంత్‌రెడ్డి.. ఆ తర్వాత 24 గంటలు కూడా గడవకముందే ఢిల్లీ వెళ్లారని, సమావేశంలో పాల్గొన్నారని విమర్శించారు. మీటింగ్‌లో బనకచర్ల గురించి మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అంటే.. మొట్టమొదటి అంశం బనకచర్లేనని ఏపీ మంత్రి రామానాయుడు చెప్పారని గుర్తుచేశారు. 30 రోజుల్లో కమిటీ వేస్తామని, చంద్రబాబు డైరెక్షన్‌కు రేవంత్‌రెడ్డి ఓకే అన్నాడని కూడా ఆ మంత్రి చెప్పారని, తెలంగాణ ప్రయోజనాలను, గోదావరి జలాలను పూర్తిగా చంద్రబాబుకు

(మిగతా 2వ పేజీలో)

## ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత



కొంతకాలంగా మూత్రపిండాల సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న ప్రముఖ హాస్య నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూశారు. చందానగర్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన 54 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచారు. తెలంగాణ యాసలో విలనిజాన్ని, కామెడీని పండించిన వెంకట్ మరణంతో సినీ పరిశ్రమ ఒక మంచి నటుడిని కోల్పోయింది.




## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం?.. కోర్టు ఆదేశాలున్నా కూల్చివేస్తారా?

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం

**కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



వాయిస్ టుడే

శనివారం,
19 జూలై, 2025

# హైదరాబాద్‌ను ముంచెత్తిన వర్షం



గచ్చిబౌలి, కొండాపూర్, హఫీజ్ పేట్, మాదాపూర్, హైటెక్ సిటీ, మియాపూర్, ఏఎంబీ మాల్ వద్ద వర్షపు నీరు నిలిచిపోయింది. టోలిచౌకి నానల్ నగర్ జంక్షన్ వద్ద నాలా పొంగిపొర్లింది. పాతబస్తీలోని డబీర్‌పురా, శివగంగా నగర్, రాజన్న బావి, ఛత్రినాక చౌరస్తా, అచ్చయ్య నగర్, హనుమాన్ నగర్, అంబికా నగర్, పటేల్ నగర్ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, చింతల్‌బస్తీ, ఖైరతాబాద్, సోమాజిగూడ, లక్డీకాపూల్, శ్రీనగర్ కాలనీ, శ్రీకష్ణానగర్, ఇందిరానగర్, ఫిలింనగర్, వెంకటగిరి, అమీర్‌పేట తదితర ప్రాంతాలన్నీ నీటమునిగాయి. ఫిలింనగర్‌లోని పలు బస్తీల్లో వరద నీరు ఇళ్లల్లోకి చేరింది. ఉప్పల్, రామాంతపూర్, అంబర్‌పేట, తార్నాక, మెట్టుగూడ తదితర ప్రాంతాల్లో వరద నీరు రోడ్లపై నిలిచి పోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

### ట్రాఫిక్ పద్మవ్యూహంలో నగరం

రోడ్లపై వరద ప్రవాహంతో వాహనాలన్నీ ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోయాయి. అర కిలోమీటరు దూరం ప్రయాణించడానికి గంటల కొద్దీ సమయం పట్టింది. సాయంత్రం కార్యాలయాలు, కాలేజీలు, పాఠశాలల నుంచి ఇళ్లకు వెళ్లే టైమ్ కావడంతో ఎక్కడ చూసినా వాహనాల బారులు కిక్కిరిసిపోయి కన్పించాయి. ప్రధానంగా ఐటీ కారిడార్ రాయదుర్గం, షేక్‌పేట్ మార్గంలో మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. రాయదుర్గం, బయో డైవర్సిటీ, ఐకియా జంక్షన్, గచ్చిబౌలి పీజేఆర్ ఫ్లైఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నాంపల్లి, మెహదీపట్నం, టోలిచౌకి మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. హఫీజ్‌పేట్, ఆల్విన్ కాలనీ, చందానగర్ మార్గంలో కిలోమీటరు ప్రయాణానికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. అంబర్‌పేట పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, అలీకేఫ్ చౌరస్తాల్లో, బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చౌరస్తా మాదాపూర్ వరకు ట్రాఫిక్ స్తంభించింది. అమీర్‌పేట, పంజగుట్ట, ఖైరతాబాద్, మాసబ్‌ట్యాంక్, ఎన్‌ఎఫ్‌సీఎల్ చౌరస్తా, విరించి ఆస్పత్రి చౌరస్తా, యూసుఫ్‌గూడ శ్రీకష్ణానగర్ రోడ్లలో ట్రాఫిక్ నిలిచిపోయింది. మూసారంబాగ్ బ్రిడ్జిని వరద ముంచెత్తింది.

### సహాయక కార్యక్రమాలు పర్యవేక్షించిన హైడ్రా కమిషనర్

వరద ఉధృతికి సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని ప్యాట్నీనగర్ పూర్తిగా ముంపునకు గురైంది. పలు భవనాల సెల్లార్లలోకి వర్షపునీరు చేరింది. దీంతో నాలుగు పడవల ద్వారా అధికారులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. స్థానికులను, వివిధ కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులు సుమారు 80 మందిని బయటకు తీసుకొచ్చారు. ఫైరింజన్ ద్వారా వర్షపు నీటిని తోడారు. మొదటి. రెండవ అంతస్తులో నివాసం ఉంటున్న స్థానికులు ఇళ్లను విడిచి బయటకు వచ్చేందుకు నిరాకరించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో సహాయ కార్యక్రమాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యవేక్షించారు.

### విద్యుత్ సరఫరాకు అంతరాయం...

ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి సుమారు 270 ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అప్రమత్తమైన విద్యుత్ అధికారులు సిబ్బందిని రంగంలోకి దింపి దాదాపు 200 ఫీడర్ల పరిధిలో కేవలం ముప్పై నిమిషాల వ్యవధిలో సరఫరా పునరుద్ధరించినట్లు ట్రాన్స్‌కో సీఎండీ ముషారఫ్ ఫరూఖి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడడంతో సరఫరా పునరుద్ధరణకు కొంత అదనపు సమయం పట్టిందన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, జలమండలి, హైడ్రా మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగి సహాయ కార్యక్రమాలు చేపట్టాయి. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి ప్రధాన వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మొయినాబాద్ మండలం నదీమ్‌నగర్ గ్రామంలో మైసమ్మ దేవాలయం వద్ద దాదాపు 200 ఏళ్ల వయసున్న వేప చెట్టు నేలకొరిగింది.

# హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం?.. కోర్టు ఆదేశాలున్నా కూల్చివేస్తారా?




హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేట్ గ్రామంలోని 200 చదరపు గజాల్లోని 480 చదరపు అడుగుల నిర్మాణంపై కోర్టు ఆదేశాలున్నా ఎలా కూల్చివేశారంటూ హైడ్రా కమిషనర్ ఏవీ రంగానాథ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. వివరణ ఇవ్వాలని ఆయన్ను ఆదేశిస్తూ, విచారణ వచ్చే నెల 22కు వాయిదా వేసింది. రంగనాథ్‌తోపాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిలకు నోటీసులు జారీ చేసింది. వివరాల ప్రకారం.. తన ఇంటి విషయంలో మున్సిపాలిటీ అధికారులు, హైడ్రా జోక్యం చేసుకొని కూల్చే ప్రయత్నం చేస్తున్నారంటూ వడ్డే తార హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చట్ట ప్రకారం పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. వివాదాస్పద నిర్మాణం సున్నం చెరువు ట్యాంక్‌లో ఉందని హైడ్రా వాదనలు వినిపించింది. రెవెన్యూ అధికారుల సాయంతో సర్వే నిర్వహిస్తున్నామని, అది పూర్తయిన తర్వాత చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పింది. వాదనలు విన్న న్యాయమూర్తి.. సర్వే పూర్తయ్యే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, తర్వాత చట్టప్రకారం ముందుకు వెళ్లాలని ఈ ఏడాది మార్చిలో ఆదేశాలు జారీ చేశారు. అయినా, కోర్టు ఆదేశాలను పక్కకు పెట్టి తన ఇంటిని కూల్చివేశారంటూ తార ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సున్నం చెరువుపై సర్వే పూర్తి చేసి హద్దులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ నిర్ణయించాలని, ఆ తర్వాత చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని న్యాయస్థానం చెప్పినా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. జూన్ 30న పిటిషనర్‌ను అరెస్టు చేసి, ఇంటిని కూలిచేశారని చెప్పారు. కోర్టు ఉత్తర్వులున్నాయని చెప్పినా అధికారులు పట్టించుకోలేదన్నారు. మాదాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు, ఎస్‌ఐ వెంకటేశ్.. 70 మందితో జూన్ 30న ఉదయం 4 గంటలకు వచ్చి పిటిషనర్‌తోపాటు కుటుంబసభ్యులను ఇంటిని నుంచి బయటకు వెళ్లగొట్టారన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. దీనిపై వివరణ ఇవ్వాలని ఏవీ రంగానాథ్‌ను ఆదేశిస్తూ, విచారణ వాయిదా వేశారు.

# సీఎం సీటుకు ఎసరు పెడతారన్న భయంతో
# మంత్రుల ఫోన్లూ రేవంత్ ట్యాపింగ్



తాకట్టు పెట్టి రేవంత్‌రెడ్డి అడ్డంగా దొరికిపోయాడని, అందుకే డైవర్షన్ కోసం చిట్‌చాట్‌లో అడ్డమైన చెత్తంతా వాగారని నిప్పులు చెరిగారు.

### గురుదక్షిణను అడ్డుకుంటం

బనకచర్ల పేరుతో తన గురువు చంద్రబాబుకు సీఎం రేవంత్ ఇస్తున్న గురుదక్షిణను అడ్డుకుంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. గోదావరి మిగులు జలాల్లో 1950 టీఎంసీలు, నికర జలాల్లో 968 టీఎంసీల వాటా తెలంగాణకు ఉన్నదని మోదీ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంతో పాటు తెలంగాణ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా చంద్రబాబు వేయించిన కేసులను ఉపసంహరించుకుంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు తాము ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని స్పష్టంచేశారు. రేవంత్ నోరు తెరిస్తే డ్రైనేజీ కంటే ఎకువ కంపు వస్తోందని, ఆయన ప్రెస్‌మీట్లు, చిట్‌చాట్‌లకు రాష్ట్ర ప్రజలు దూరంగా ఉండి తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాల సాక్షిగా అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని, చిట్‌చాట్‌ల పేరుతో చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను ఒక తప్పు కూడా చేయలేదు కాబట్టే ధైర్యంగా మాట్లాడుతున్నానని, తనపై చేసిన ఆరోపణలను రేవంత్ నిరూపించాలని డిమాండ్ చేశారు. లై డిటెక్టర్ టెస్టుకు కూడా సిద్ధమన్న మొదటి నాయకుడిని దేశంలో తానేనని చెప్పారు.

### బీసీ రిజర్వేషన్ల పేరిట మోసం

బీసీ రిజర్వేషన్ల పేరిట రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాన్ని బీసీలు అర్థం చేసుకున్నారని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్ జపం చేయడమే రేవంత్ పనిగా పెట్టుకున్నారని, ఆయన బతుకు మొత్తం డైవర్షన్ పాలిటిక్స్, హెడ్‌లైన్, డెడ్‌లైన్ మేనేజ్‌మెంట్లు అని తూర్పారబట్టారు. కేసీఆర్ స్థాయి గాని, ముఖ్యమంత్రి పదవికి ఉండే గౌరవం గాని రేవంత్‌కు ఈ జన్మలో రావని, కోట్ల విజయ భాసర్‌రెడ్డి, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కేసీఆర్ లాంటి మహామహులు ముఖ్యమంత్రి పదవుల్లో ఎంతో హూందాగా వ్యవహరించారని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి వల్ల కొన్ని థర్డ్ రేట్ యూట్యూబ్ చానళ్లకు, మీడియా ముసుగులో దరిద్రాన్ని వండే దగుల్బాజీలకు ఆదాయం పెరిగిందేమోగానీ రాష్ట్ర ప్రజలకు దమ్మిడి లాభం కలగలేదని నిప్పులు చెరిగారు. మీడియాను మేనేజ్ చేసి ఎకువ రోజులు బతకలేవని చురకలంటించారు. చిట్‌చాట్‌ల పేరుతో రేవంత్ చీటింగ్ చేస్తున్నాడని, అందుకే జనం ఛీ కొడుతున్నారని విమర్శించారు. 20 నెలలుగా తమపై టన్నులకొద్దీ అక్రమ కేసులు పెట్టినా గుండు పిన్నంత ఆధారం కూడా చూపించలేకపోయారని చెప్పారు. 'లై డిటెక్టర్ చర్చ పెట్టుమనే దమ్ము నీకుందా? ఓటుకు నోటు కేసులో డబ్బులు ఇవ్వజూపలేదని చెప్పే ధైర్యమున్నదా?, లైవ్‌లో లై డిటెక్టర్ పరీక్షకు వస్తావా?' అని కేటీఆర్ సవాల్ చేశారు. 'ఇద్దరి మీదా ఏసీబీ కేసు ఉన్నది. ముందుకు రావాలని సవాల్ చేస్తే ఎందుకు రాలేదు' అని ప్రశ్నించారు. 'కేసీఆర్ వస్తడా? కేటీఆర్ వస్తడా? అని చాలెంజ్ చేసిన రేవంత్.. నేను వచ్చేసరికి పారిపోయిండు' అని విమర్శించారు. 'అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మమ్మల్ని మాట్లాడించే దమ్ముందా?' అని ప్రశ్నించారు. 'చర్చకు రమ్మంటే జూబ్లీహిల్స్ ప్యాలెస్‌కి వస్తా. లేదంటే ఆయన కొడంగల్ కోటకైనా వెళ్తా' అని సవాల్ విసిరారు.

### రేవంత్‌ను మానసిక వైద్యుడికి చూపించాలి

'మానసిక రుగ్మతతో బాధపడుతున్న రేవంత్‌రెడ్డిని మానసిక వైద్యుడికి చూపించాలి. ఆయన సోదరులు ప్రభుత్వ కాన్వాయ్‌లలో తిరుగుతూ అడ్డగోలు సెటిల్మెంట్లు చేయడం, వాటాలు పంచుకోవడంలో బిజీగా ఉండకుండా అర్జెంటుగా రేవంత్‌రెడ్డిని మంచి డాక్టర్‌కు చూపించాలి' అని కేటీఆర్ ఎద్దేవాచేశారు. అధికారికంగా చెప్పకపోయినా కాంగ్రెస్ చెప్తున్న అడ్డమైన అబద్ధాలను మీడియా ప్రచారం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. దండుపాళ్యం బ్యాచ్ లాగా ఎనుముల బ్రదర్స్ తెలంగాణను దోచుకుంటున్నారని మండిపడ్డారు.

### ప్రభుత్వాన్ని ప్రశ్నించవద్దా?

'హామీల అమలుపై ప్రశ్నించడాన్ని వదిలేద్దామా? రైతులకు ఇస్తానన్న బోనస్‌ను, ఆడబిడ్డలకు ఇస్తానన్న తులం బంగారాన్ని అడగడం మానేద్దామా?' అని ప్రజలను కేటీఆర్ అడిగారు. 'రైతులకు మొత్తం రుణమాఫీ ఎప్పుడు చేస్తాడో, మహాలక్ష్మి పథకాన్ని ఎప్పుడిస్తాడో, వడ్ల బోనస్ ఎంత ఇచ్చాడో? రైతుభరోసా రూ.15 వేలు అని చెప్పి రూ.12 వేలే ఎందుకిస్తున్నాడో? ఆడపిల్లలకు సూటీలు ఎప్పుడిస్తాడో? వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ ఎప్పుడిస్తాడో? చెప్పే దమ్ము రేవంత్‌కు ఉన్నదా?' అని నిలదీశారు.

### రేవంత్ సీఎం కావడం.. తెలంగాణకు అవమానం..

నమ్మి ఓటేసిన పాపానికి రేవంత్‌రెడ్డి దేశ రాజధానిలో తెలంగాణ ప్రజల గొంతు కోశాడని కేటీఆర్ నిప్పులు చెరిగారు. త్యాగాలు, బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణకు రేవంత్ సీఎం కావడం మనందరికీ అవమానమని వాపోయారు. పొలంలో నీళ్లు పారాలి గాని రైతు కళ్లలో కన్నీళ్లు పారకూడదన్న లక్ష్యంతో సీతారామ, భక్తరామదాసు, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, మిషన్ కాకతీయ వంటి పథకాలను కేసీఆర్ చేపట్టారని గుర్తుచేశారు. వీటిద్వారా రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నారని జ్ఞప్తికి తెచ్చారు.

### పొంగులేటికి సగం.. ఈస్ట్ ఇండియా కంపెనీకి సగం

కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో మంత్రి పొంగులేటికి రూ.4 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని కేటీఆర్ చెప్పారు. పొంగులేటి ఇంటి మీద ఈడీ దాడులు జరిగి ఏడాది దాటినా ఇప్పటివరకు అటు ఈడీ గాని, ఇటు పొంగులేటి గాని మాట్లాడకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. నీళ్లు చంద్రబాబుకు, నిధులు రాహుల్‌గాంధీకి పంపుతున్న రేవంత్.. తెలంగాణ ప్రజలకు మాత్రం బూడిద మిగిల్చాడని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈస్ట్ ఇండియా కంపెనీని విమర్శించిన రేవంత్.. అధికారంలోకి వచ్చాక అదే కంపెనీకి కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో సగం పనులు, మంత్రి పొంగులేటి కంపెనీకి సగం పనులు అప్పగించారని ధ్వజమెత్తారు. 'మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఎత్తు గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి ఏమైనా అమితాబ్ బచ్చన్ అంత హైట్ ఉన్నడా?' అని దెప్పిపొడిచారు. మిస్ వరల్డ్ పోటీల్లో కాంగ్రెస్ నాయకులు తనను వేధించారని, వేశ్య లాగా చూశారని మిస్ ఇంగ్లండ్ ఆరోపించినా బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

## రాయలసీమ ప్రాజెక్టును రద్దు చేయండి

పూర్తిచేసే బాధ్యత నేను తీసుకుంటా. డిసెంబర్ 9 కల్లా అన్ని ప్రాజెక్టుల భూసేకరణ పూర్తిచేసి, నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లిస్తాం. ఆయన అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్షంలో కూర్చుని మేము చేస్తున్న పనులు చూడాలి..' అని రేవంత్‌రెడ్డి అన్నారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు ఖర్చు చేశాడు. ఒకే ఒక్క ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు పెట్టిన పరిస్థితి ఎక్కడా లేదు. ఎవరైనా గుడిసె కట్టుకున్నా పదేళ్లు ఉంటది. కానీ కాళేశ్వరం 2019లో కడితే 2023లో కూలింది. మూడేళ్లకే ప్రాజెక్టు కూలుతుందా? బీఆర్‌ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా భర్తీ చేయలేదు. తన ఇంటినిండా మాత్రం కొలువులు నింపు కున్నాడు. మా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. రెండున్నరేళ్ల కాలంలో మొత్తం లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్సీ వర్గీకరణ నేపథ్యంలో మాదిగ ఉప కులాలకు న్యాయం జరిగేలా చూసే క్రమంలో నోటిఫికేషన్ల జారీ ఆలస్యం అవుతోంది. 6 నెలలు ఆలస్యమైనా వారికి న్యాయం జరుగుతుంది. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు దేశానికే తలమానికంగా నిలువబోతున్నాయి..' అని సీఎం చెప్పారు. 'కేసీఆర్ పాలనలో 2018 వరకు ఒక్క మహిళా మంత్రి కూడా లేరు. ఇలాంటి పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు. ఆడవాళ్లు వంటింటికే పరిమితం కావాలన్న దుర్మార్గమైన ఆలోచన బీఆర్‌ఎస్‌ది. మా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరుల్ని చేసేలా పనిచేస్తోంది. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో బడిపంతుళ్ల హాజరు లెక్కలు చూసే అధికారం అక్కలకే ఇచ్చాం. పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దు తున్నాం..' అని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని పేదల విద్య, ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతేనని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. 2011లో వైఎస్సార్ మహిళలకు వడ్డీలేని రుణాలను అందించారని, బీఆర్‌ఎస్ పాలనలో ఈ రుణాలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తమ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే కార్య క్రమాలు చేపడుతోందని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి చెప్పారు. పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ఒక్క మోటారు ఆన్‌చేసి కేసీఆర్ ఎన్నికల డ్రామా ఆడారని మండిపడ్డారు. కాగా స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.344 కోట్లను సీఎం ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, పర్ణికారెడ్డి, మేఘారెడ్డి, వీర్లపల్లి శంకర్, కలెక్టర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నదని అనుమానం

### ::: కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

జనగామ: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నాటి బీఆర్‌ఎస్ వారసత్వాన్ని స్వీకరించి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నదనే అనుమానం కలుగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జనగామలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఆందోళన కలిగిస్తే, కాంగ్రెస్ సర్కారు కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందని ఆరోపించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోన్‌ను కూడా నాడు ట్యాప్ చేశారని, ఆయనెట్లా కేసీఆర్‌ను కాపాడుతారని ప్రశ్నించారు. కేసీఆర్ లాంటి చండాలమైన వ్యక్తిని తానెక్కడా చూడలేదన్నారు. భార్యాభర్తలు బెడ్రూంలో మాట్లాడుకునే మాటలను కూడా ట్యాప్ చేసి విన్న ఘనుడు కేసీఆర్ అని సంజయ్ దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో బీజేపీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, వందశాతం వర్తింపజేస్తే, కేంద్రాన్ని ఒప్పించి బిల్లును ఆమోదింపజేసే బాధ్యత తీసుకుంటామన్నారు. 51 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇప్పటికే మోదీ ప్రభుత్వం 27 శాతం రిజర్వేషన్లను అందిస్తోందని, మరి కాంగ్రెస్ ఒరగబెట్టిందేంటని నిలదీశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చితే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. బనకచర్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని, అన్ని అంశాలపై కేంద్రం కమిటీ వేస్తున్నట్లు ప్రకటించిందని సంజయ్ చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార కర్తలుగా బీజేపీ బ్రాండ్ అంబాసిడర్లు మాజీ సర్పంచులే ముందుండి పనిచేస్తారన్నారు.



## విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికే తలమానికం

హైడిమాండ్ ఏర్పడ గా.. ఈ ఏడాది మార్చి 20న 17,162 మెగావాట్ల డిమాండ్ ఏర్పడిందని చెప్పారు. సుమారు 2000 మెగావాట్ల అదనపు డిమాం డ్ ఉన్నప్పటికీ సెకన్ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్‌లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారీగా ప్రస్తుత పరిస్థితిని వివరించా రు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేస్తూ%ౌ% అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్‌లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలని ఆదేశించారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు. పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని , అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారుచేయాలని అన్నారు. ఇందుకొక క్యాలెండర్‌ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ఈ సందర్భంగా జెన్కో సిఎండి డాక్టర్ హరీశ్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, దేవరకొండ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, ఎంఎల్‌సి శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## ఇంజనీరింగ్‌లో 77,561 సీట్ల భర్తీ

36,544 ఆప్షన్లు మారాయి. ఇందులో కొంతమంది కాలేజీలు మార్చుకుంటే, మరి కొందరు బ్రాంచీలు మార్చుకున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 22లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. తొలిసారిగా ఎస్సీ కుల వర్గీకరణ ప్రకారం ఇంజనీరింగ్ సీట్లు కేటాయించారు. కంప్యూటర్ కోర్సులదే ఆధిపత్యం: మొదటి విడతలో 77,561 సీట్లు భర్తీ అయితే, ఇందులో 57,042 సీట్లు కంప్యూటర్, ఇతర ఎమర్జింగ్ కోర్సుల్లోనే ఉన్నాయి. ఈ విభాగంలో 1,700 సీట్లు మాత్రమే మిగిలిపోయాయి. ప్రధాన ప్రాధాన్యత ఎమర్జింగ్, కంప్యూటర్ బ్రాంచీలే అయినా... ఈసారి కోర్ గ్రూపుల వైపు విద్యార్థులు ఎక్కువగా మొగ్గారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌లో 16,112 సీట్లు ఉంటే, 14,054 సీట్లు భర్తీ అయ్యాయి. సివిల్, మెకానికల్‌లో అన్నింటికన్నా తక్కువ సీట్లు భర్తీ అయ్యాయి. అయినప్పటికీ గతంతో పోలిస్తే కొంత మెరుగే కనిపించింది. గత ఏడాది ఈ బ్రాంచీల్లో 40 శాతం సీట్లు కూడా భర్తీ అవ్వలేదు.

# ఉప్పల్లో 100 పడుకుల ఆసుపత్రికి, డిగ్రీ కళాశాలలకు ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయాలి

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి




ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్ లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు ఉన్నారు.ఈ సందర్భగా ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి అలాగే గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కి స్థలం మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని, వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని, అలాగే డబుల్ బెడ్ రూం లో లిఫ్ట్ లు పనిచేయడం లేదని,ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న వారిమీద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బోనాల పండుగ నిర్వహణ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సమీక్ష సమావేశం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజకవర్గం గా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కాప్రా డీసీ జగన్ గారి అధ్యక్షతన బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాచారంమల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ ఏసిపిలు చక్రపాణి, వెంకట్ రెడ్డి జిహెచ్ఎంసి ఈ నాగేందర్, వాటర్ వర్క్స్ ఎండి. సంతోష్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతాపూర్‌లో కల్తీ పాల తయారీ గుట్టు రట్టు





వాయిస్ టుడే న్యూస్, జులై 18 మేడిపల్లి : శుక్రవారం తేదీ 18-07-2025 నాడు ఉదయం 6:00 గం. ల సమయం లో మేడిపల్లి మండలం పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో గల సాయి మహదేవ్ నగర్ లోని కల్తీపాల తయారీ స్థావరంపై ఎస్.ఓ.టి- మల్కాజిగిరి మల్లేష్, ASI, నాగేందర్ మరియు మేడిపల్లి పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో సదరు తయారీ దారుడు అయిన మురళీకృష్ణ రెడ్డి తన ఇంట్లో హైడ్రోజన్ పెరాక్సైడ్, గ్యాన్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ తో కల్తీ పాలు తయారుచేసినట్లు గుర్తించారు. అదేవిధంగా ఇట్టి స్థావరంలోని 110 లీటర్ల కల్తీ పాలు, 1.1 లీటర్ల హైడ్రోజన్ పెరాక్సైడ్ మరియు 19 గ్యాన్ స్కిమ్డ్ మిల్క్ పౌడర్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కల్తీ పాలు తయారు చేస్తున్న గంగలపుడి మురళీకృష్ణ రెడ్డి పై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్ హయంలోనే ప్రతి పేదవాడికి ఇండ్లు

**మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్.**

**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో 6వ డివిజన్ లలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.**



వాయిస్ టుడే న్యూస్, జులై 18 మేడిపల్లి : సొంతిల్లు ఉండాలన్న ప్రతి పేదోడి కలను ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6 వ డివిజన్లో వజ్రేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయం ఛైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కనకదుర్గ,మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఉషోదయ కాలనీలో టీపీసీసీ మాజీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాలలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

కుత్బుల్లాపూర్ జులై 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్,ఉషోదయ కాలనీలో టీపీసీసీ మాజీ కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు స్వీకరించి పోతరాజుల నృత్యాలు వీక్షించారు..

# ఎంపీ ఈటెల రాజేందర్‌ని కలిసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



నాచారం జులై 18 (వాయిస్ టుడే):నాచారం డివిజన్ వీరసావర్కర్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి నివాసంలో కలిసి కాలనీ యొక్క కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం కొరకు వినతిపత్రం అందచేశారు. వారు వెంటనే స్పందించి ఎంపీ ఫండ్స్ నుండి నిధులు మంజూరు చేసే దిశగా సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. గతంలో కలసినప్పుడు షెడ్డు నిర్మాణం కోసం సహకరిస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈటల రాజేందర్ కి, సహకరించిన పోతగాని గోపాల్ గౌడ్ కి కమిటీ సభ్యులు,కాలనీ వాసులు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సావర్కర్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు %+ూ% రమేష్,శ్రవణ్ కుమార్,లక్ష్మారెడ్డి గారు నగేష్,వీరప్రతాప్ మరియు కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు చంద్రమౌళి, గోపి, నవీన్ గౌడ్ మరియు ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

# దొంగతనానికై వచ్చి మత్తు నిద్రలో జారిన దొంగ..!

**తమిళనాడు వాసిగా గుర్తింపు**



వాయిస్ టుడే న్యూస్, జులై 18 బోడుప్పల్ : మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 17.07.2025 నాడు ఉదయం 07:30గం లకు రోడ్ నెంబర్3, సాయి రామ్ నగర్, బోడుప్పల్ లో గల వ్యక్తి అయినా శంకర్ తన ఫ్యామిలీ తో విజయవాడ కి వెళ్లి కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకుని తిరిగి రాత్రి 18.07.2025 నాడు ఉదయం 01:30 గం లకు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి యొక్క తాళాలు పగలగొట్టి డోర్ ఓపెన్ చేసి ఉంది, వెంటనే లోపలికి వెళ్లి చుసేసరికి ఒక గుర్తుతెలియని వ్యక్తి ఉన్నాడు. వెంటనే సదరు వ్యక్తి 100 కి కాల్ చేయగా పోలీస్ వారు వచ్చి అతడి ని తీసుకోని, వెళ్లి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని, అతడి పేరు రామకృష్ణ, తమిళనాడు కు చెందిన వ్యక్తి గా మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి తెలిపారు.




# ఇందిరా మహిళా శక్తి మైనారిటీ మహిళ లబ్దిదారులకు కుట్టుమిషిన్ల పంపిణీ

కుత్బుల్లాపూర్ జులై18(వాయిస్ టుడే): నిజాంపేట్ టీఎంస్%ఐ% జూనియర్ బాయ్స్ కళాశాల, హైదర్ నగర్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాపకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి ద్వారా మైనారిటీ మహిళ అర్హులకు ఇంచార్జి మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు లి సహకారంతో (200) కుట్టుమిషిన్ల పంపిణీ చేసిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి . ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పోచమ్మ దేవస్థానంలో బోనాల పండుగ ఆహ్వానం ఎంపీ ఈటల రాజేందర్



నాచారం జులై 18 (వాయిస్ టుడే): మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని నాచారం పోచమ్మ దేవస్థానంలో జరుగనున్న బోనాల జాతరకు ఆహ్వానిస్తూ ఆహ్వానం పత్రిక అందచేసిన ఆలయ కమిటీ సభ్యులు నవీన్ గౌడ్,అదేవిధంగా నాచారం లో జరుగనున్న బోనాల జాతరకు నాచారం ప్రజల తరపున ఎంపీ ఈటల రాజేందర్ ని ప్రత్యేకంగా ఆహ్వానించిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, నవీన్ గౌడ్, గంధమల్ల గోపి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు



నాచారం జులై 18(వాయిస్ టుడే): హబ్సిగూడలోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో శుక్రవారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకురాళ్లు చక్కగా బోనాన్ని తయారు చేశారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో సందడి చేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అందరూ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ ఛైర్మెన్ సంజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతాప్ తదితరులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం. బోనాలు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలను ఈ బోనాలు ప్రతిబింబిస్తాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బోనాలను రాష్ట్ర పండుగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ హెచ్ఓడి లెనిన్ కుమార్,సరోజిని, జయలక్ష్మీ,స్వాతి, దేవిక, కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం: మందుముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుములపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జి విజయకుమార్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, విట్టల్ నాయక్, లూకాస్, గరిక సుధాకర్, అశోక్,భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మహేష్ యాదవ్,లింగం, రాజన్న,బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కైసర్ నగర్‌లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జులై 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్,కైసర్ నగర్ లో విస్తృతం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి సంబంధిత అధికారులతో మాట్లాడి కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా మజీద్-ఇ-రెహ్మానియా నుండి గణేష్ కట్ట రోడ్డు చివరి వరకు 54 లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేపించారు..


అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు సిసి రోడ్డు మంజూరైన బస్తిలో బస్తివాసులతో కలిసి పర్యటించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో,ప్రజా సంక్షేమమే ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు. కైసర్ నగర్ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందించారు. కాబట్టి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్ అహ్మద్,మహమ్మద్ దావూద్, అబ్దుల్ జలీల్, మహమ్మద్ జబ్బార్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖుద్దుస్, రాములు, సర్వాగౌడ్, భవాని మహమ్మద్ అలీమ్, మహబూబ్, హబీబ్ పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 19 జూలై 2025

# ప్రజలు పండుగల్ని గొప్పగా జరుపుకొని, సుఖ సంతోషాలతో జీవించాలి

## మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్




సికింద్రాబాద్, జులై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజలు పండుగ లను గొప్పగా జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో జీవించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆకాంక్షించారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ పద్మారావు నగర్ లో గల హమాలీబస్తీ లో ఎమ్మెల్యే సొంత నిధులతో నూతనంగా నిర్మించిన శ్రీ నల్లపోచమ్మ ఉప్పలమ్మ దేవాలయ ముఖద్వారం (ఆర్చి) ని ఆయన ప్రారంభించారు. ముందుగా బస్తీ వాసులు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. బస్తీలో ని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్చిని ప్రారంభించిన అనంతరం ఆలయం లోపల పర్యటించి పరిశీలించారు. అనంతరం బస్తీలో ని బొడ్రాయి కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. బస్తీలోని ప్రజల కోరిక మేరకు బొడ్రాయి ప్రతిష్టించామని, ఆర్చిని నిర్మించామని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఒక్కటే మిగిలి ఉన్నదని అది కూడా పూర్తయితే సంపూర్ణ అభివృద్ధి జరిగినట్లు అయ్యేదని చెప్పారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బస్తీలో పర్యటించి ఇక్కడి ప్రజల ధీనస్థితి గమనించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బస్తీ వాసుల ఏకాభిప్రాయం కొరవడిన కారణంగా ఇండ్ల నిర్మాణం జరగలేదని చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బండ మైసమ్మ నగర్, సి సి నగర్, పొట్టి శ్రీరాములు నగర్, జీర్3కాంపౌండ్, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు సంతోషంగా ఉండాలనే తాను ఎల్లప్పుడూ కోరుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బస్తీ ప్రతినిధులు సుభాష్, యాదగిరి, కుషాల్, శ్యామ్, అంబులెన్స్ సురేష్, కౌసల్య, దుర్గ, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు మహేష్, మహేందర్ గౌడ్, కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, లక్ష్మీపతి, ముక్కా శ్రీనివాస్, అబ్బాస్ పాల్గొన్నారు.



## లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలం కేటాయించండి

### జాతీయ రహదారుల సంస్థ ఆర్.ఓ. కృష్ణ ప్రసాద్‌ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.

పటాన్చెరు : జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్ ను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్ లోని జాతీయ రహదారుల సంస్థ కార్యాలయంలో కృష్ణ ప్రసాద్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలు లేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆటో డ్రైవర్ల జేఏసీ సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూతనంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణంగా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు స్థానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్.. త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ శ్రావణ్ కుమార్ జన్మదిన వేడుకలు

కుత్బుల్లాపూర్ : జులై 18(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం గ్రామంలోని పీపుల్స్ న్యూస్ కార్యాలయం నందు సీనియర్ జర్నలిస్ట్ పీపుల్స్ న్యూస్ ఎడిటర్ కే శ్రావణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తోటి జర్నలిస్టులు ఘనంగా గజ మాల వేసి సాల్వాతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు బంధుమిత్రులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావణ్ మాట్లాడుతూ తనకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా జ్యోతి రిపోర్టర్ వాసాల బాలరాజ్ మాట్లాడుతూ తను సమాజ సేవ చేయాలన్న ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిని ఎంచుకొని అంచలంచలిగా స్వయంకృషితో ఎదిగి ఒక ఎడిటర్ స్థాయికి నిలబడ్డాడు. పీపుల్ న్యూస్ పత్రిక ని స్థాపించి మరి ఎందరికో ఉపాధిని కల్పిస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడ్డాడు. ఈ మంచి మనసున్న శ్రావణ్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గడ్డమీది బాలరాజ్, శేషారెడ్డి, శ్రీధర్,వాసాల బాలరాజ్ పంతం వెంకటేష్ , కుల్లా రాజు ,దేవేందర్, ప్రవీణ్ , ప్రశాంత్, లింగారెడ్డి, మోహన్, సాయిరాజ్ ,సాయి తేజ ,తారా సింగ్ వారి బృందం బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ద



## కుంటల ఆక్రమణలు తొలగించండి..

### పాశమైలారం కుంటల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులకు విన్నవించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలోగల ఆరు కుంటలు ఆక్రమణలకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తో పాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అహ్మద్ హుస్సేన్ ను పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో వారితో సమావేశమై కుంటల అక్రమణాలపై వివరించారు. ప్రధానంగా పాశమైలారం పరిధిలోని కొత్త కుంట, పాపాయిగూడ కుంట, గొల్లవానికుంట, ఉబ్బాని కుంట, వడ్లవానికుంట, ఆరోటోని కుంటల పరిధిలోని 39 ఎకరాల ఆరు గంటల భూమి పూర్తిగా ఆక్రములకు గురైందని వారి దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆరు కుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అణువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.



## సత్య సాయి సేవా సమితి సేవలు అభినందనీయం

### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : శ్రీ సత్య సాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజ అభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరువు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్య సాయి బాబా మందిరంలో గురు పూర్ణిమ పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్య సాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. గురు పూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేల మంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, రామి రెడ్డి, గిరి, భక్తులు పాల్గొన్నారు.



## ఓయూలో ఘనంగా కొంగల పాండు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, జూలై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ జె ఎ సి నాయకులు, బండారు పీఠం వ్యవస్థాపకులు కొంగల పాండు పుట్టినరోజు పురస్కరించుకుని అభిమానులు ఓయూ లో ఘనంగా కొంగల పాండు జన్మదిన వేడుకలని నిర్వహించారు. ఈ సందర్భంగా కొంగల పాండు మట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకోవాలని వయసు పెరుగుదలతో పాటు మన అభివృద్ధినీ బెరిజు వేసుకోవాలని సూచించారు. మంచి ఆశయాల ధిషగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రో.రాములు కురుమ, ప్రో. రామ్ షెపర్డ్ మరియు విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## SE శంకర్ నాయక్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్చెరు డివిజన్ పరిధిలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనుల నిమిత్తం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జోనల్ కమిషనర్ హేమంత్ మరియు బోర?డే ని మరియు SE శంకర్ నాయక్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.... పటాన్చెరు డివిజన్ పరిధిలోని పని కాలనీలలో నిధులు మంజూరు కాక అభివృద్ధి పనులు పెండింగ్లో ఉండడం జరిగింది. కాగా పటాన్చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఇటీవల నూతనంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నియమితులైన శ్రీ హేమంత్ బోర్కడే ని కలిసి సమస్యను విన్నవించడం జరిగింది. 113వ డివిజన్ పటాన్చెరు డివిజన్ పరిధిలోని పలుకాలనీలలో అత్యవసరమైన స్ట్రామ్ వాటర్ నాలా వ్యవస్థ,పార్కుల అభివృద్ధి లాంటి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ ని కోరడం జరిగింది. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి, సత్వరమే పనులు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అనంతరం GHMC SC శంకర్ నాయక్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ విషయమై పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , తాను ప్రజలకు మేలు జరిగేందుకు సమస్యను కమిషనర్ కి విన్నవించిన వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈరోజు జోనల్ కమిషనర్ హేమంత్ ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకే GHMC వ్యవస్థ ఉందని,అందుకొరకు ఉన్నత స్థాయిలో ఉన్న అధికారుల నుండి కింది స్థాయిలో ఉన్న వారి వరకు సమన్వయంతో పని చేస్తేనే ప్రజలకు ఉన్నతమైన స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం సాధ్యమవుతుందని అన్నారు. సమస్య తెలియజేయగానే స్పందించి, వెంటనే పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్న జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు

### మల్కాజిగిరి డీసీపీ పద్మజ



సికింద్రాబాద్, జూలై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): చట్టాన్ని అతిక్రమించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని మల్కాజిగిరి డీసీపీ పద్మజ హెచ్చరించారు. శుక్రవారం డీసీపీ పద్మజ ఆధ్వర్యంలో నాచారం పీఎస్ పరిధిలో పోలీసులు నాకా బందీ నిర్వహించారు. సిబ్బంది నాచారం రహదారిపై వాహనాలను ఆపి క్షుణంగా తనిఖీలు చేశారు. నంబరు ప్లేటు సరిగ్గాలేని వాహనాలను గుర్తించి కేసు నమోదు చేశామన్నారు. నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అరికట్టడంతో పాటు వాహనదారులు నెంబర్ పేట్లను టాంపరింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడిపే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ వాణి మాధురికి పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని వాణి మాధురి వెలవలపల్లిని డాక్టరేట్ వరించింది. భవిష్యత్తు క్షయ, క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా కొత్త ఆక్సిండోల్ ఉత్పన్నాల రూపకల్పన, అభివృద్ధిపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, సహ-మార్గదర్శి రసాయన శాస్త్ర ప్రొఫెసర్ గుండ్ల రాంబాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

డాక్టర్ వాణి మాధురి అధ్యయనం మైకోబాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్, బ్రూటన్స్ టైరోసిన్ కినేస్ లను లక్ష్యంగా చేసుకుని నూతన ఆక్సిండోల్ ఆధారిత సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ఇది వివిధ క్యాన్సర్లు, స్వయం ప్రతిరక్షక (ఆటో ఇమ్యూన్) వ్యాధులలో చిక్కుకున్న కీలకమైన ఎంజైమ్ అని తెలిపారు. ఈ పరిశోధన ఔషధ-నిరోధక ట్యూబర్ క్యులోసిస్ యొక్క పెరుగుతున్న ప్రపంచ సవాలును పరిష్కరిస్తుందని, క్యాన్సర్ చికిత్సకు ఆశాజనకమైన మార్గాన్ని చూపుతుందన్నారు.

ఈ అధ్యయనం కొత్త సమ్మేళన భాండాగారాన్ని సృష్టించడానికి దారితీసిందని, అనేక ఉత్పన్నాలు ఇన్-విట్రో, కంప్యూటేషనల్ మోడల్ లలో బలమైన క్షయ, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను ప్రదర్శిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 9b, 9c, 15a, 9e, 13b, and 13e సమ్మేళనాలు జాతుల గణనీయమైన నిరోధాన్ని ప్రదర్శించాయని, ముఖ్యంగా 9h RAMOS క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన సైటోటాక్సిసిటీతో ఎంపిక చేసిన బీటీకే నిరోధకంగా ఉద్భవించిందని, ఇది మరింత ఔషధ అభివృద్ధికి ప్రధాన వనరుగా సామర్థ్యాన్ని చూపుతుందన్నారు.

డాక్టర్ వాణి మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అడ్డగుట్టను అభివృద్ధి చేసిన ఘనత మాదే...

## తీగుళ్ల పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, జులై 18 ( వాయిస్ టుడే ప్రతినిధి): అడ్డగుట్టలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచి ప్రజలకు ఉపకరించే కార్యక్రమాలు చేపట్టామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన రూ. 3.60 కోట్ల ఖర్చుతో నిర్మిస్తున్న అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించారు. అడ్డగుట్ట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు రూ. 2.25 కోట్ల నిధులను గతంలోనే మంజూరు చేశామని, అదనంగా రూ. 1.45 కోట్ల నిధులు కేటాయించి, అన్ని సదుపాయాల ఫంక్షన్ హాల్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నామని తెలిపారు. 50 సంవత్సరాలుగా కేవలం కాగితాలకే పరిమితమై, నాయకుల వాగ్దానాలకే పరిమితంగా నిలిచిన తుకారాం గేటు ఆర్ యు బి నిర్మాణం పనులు ఎట్టకేలకు తమ హయంలో రూ. 74 కోట్ల ఖర్చుతో నిర్మించామని, బోయబస్తీ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఫంక్షన్ హాల్స్ నిర్మాణం, శాంతి నగర్ నాలా విస్తరణ, శాంతి నగర్ మోడల్ మార్కెట్ నిర్మాణం, నార్త్ లాలాగూడ కబరస్తాన్ అభివృద్ధి, శేషాపహాడ్ ఈద్గా అభివృద్ధి, శాంతి నగర్ రిజర్వాయర్, మారేడ్పల్లి రిజర్వాయర్ నిర్మాణం తమ హయంలో జరిగాయని తెలిపారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత తమ ప్రభుత్వ హయంలో అడ్డగుట్ట కు కొత్త రూపాన్ని కల్పించామని, డ్రైనేజి, మంచినీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. లోహియా నగర్ లో బండ రాళ్లు గుడిసెల పై పడకుండా రూ. 32 లక్షలతో రేటైనింగ్ వాల్స్ నిర్మించామని, అడ్డగుట్టలో 506 గ్రూప్ లకు రుణాలను మంజూరు చేయించామని, రికార్డు సంఖ్యలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో పవర్ బోరింగ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. అడ్డగుట్టలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ. 13.05 కోట్ల నిధులను మంజూరు చేయించామని, నిర్మాణం పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక నిధుల నుంచి రూ. 30 లక్షలతో అడ్డగుట్ట లో రెండు ప్రభుత్వ స్కూల్స్ ను అభివృద్ధి చేశామని, రూ. రెండు లక్షల విరాళం అందించి వ్యక్తిగత నిధులతో ప్రభుత్వ స్కూల్ లో కంప్యూటర్స్, ప్రింటర్స్ సమకుర్చామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. తుకారం గేటు పోలీసు స్టేషన్ పరిధిలో రూ. 25 లక్షలు మంజూరు చేసి సి.సి. కెమెరాలు ఏర్పాటు చేశామని, వివిధ పార్కులను అభివృద్ధి చేశామని సమోసా గార్డెన్, కొండా రెడ్డి నగర్, తుకారం గేటు పార్కులు ప్రజలకు ఉపకరిస్తున్నాయని తెలిపారు. మొండి బండ నగర్ పార్కు అభివృద్ధికి నిధులు మంజూరు చేసినప్పటికీ అభివృద్ధి పనులను రైల్వే అధికారులు అడ్డుకున్నారని, దీనిపై అధికారులతో సంప్రదిస్తున్నామని తెలిపారు. తమ సమస్యలకు ప్రజలు తమను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ అడ్డగుట్ట సర్వతోముఖభివృద్దికి కృషి చేస్తున్నామని తెలిపారు. శాసనసభ్యులు పద్మారావు గౌడ్ సహకారంతో సమస్యల పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. జీ. హెచ్. ఎం. సీ. అధికారులు పద్మలత, ఆశిష్ తివారి, బీ. ఆర్. ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్ లతో పాటు అధికారులు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడ్డగుట్ట బీ. ఆర్. ఎస్. నాయకుడు లింగాని శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించి సర్పంచుల ప్రాణాలను కాపాడాలి

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్....**

**సొంత నిధులతో గ్రామాల్ని అభివృద్ధి చేస్తున్నాం...**

**తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ....**

సికింద్రాబాద్, జూలై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించి వారి ప్రాణాలను కాపాడాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ఎలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచుల మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. సర్పంచులు గ్రామాల అభవృద్ధి కి వడ్డీ కి డబ్బులు తెచ్చి గ్రామాల అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా వడ్డీ పెరిగిపోతూ చెల్లించక వేధింపుల కు గురై ఆత్మహత్య లు చేసుకూంటున్నారన్నారు. 12,560 మంది సర్పంచులు దాదాపు 600 కోట్ల బకాయిలు వుంటాయి ముఖ్య మంత్రి తలుచు కుంటే ఒక్క రోజులో వారి సమస్యలు తీరుతాయి అని తెలిపారు. సర్పంచుల తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా లు చేస్తే ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ల సంఘం జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం యువకులు రాజకీయంలో రాణించాలని సర్పంచ్లు సొంత నిధులతో పనులు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నామని, తక్షణమే మా పెండింగ్ బిల్లులు చెల్లించి మా ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ అవగాహన సదస్సు

**దేశానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అమలు చేసుకోవాలి.**

**ఏ జి ఎం వేణుగోపాల్, ఏ ఎస్ ఐ నన్నేమియా**



కూకట్ పల్లి : జులై 18(వాయిస్ టుడే): శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో మాధవరం కాలనీలో ఉన్న నారాయణ పాఠశాల ఈ.వి.ఎన్ బ్రాంచ్ లో విద్యార్థుల క్యాబినెట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ నాయకులను ఎన్నిక చేసుకుని నాయకత్వ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం వేణుగోపాల్, ఏ ఎస్ ఐ నన్నేమియా, హెడ్ కానిస్టేబుల్ హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులంతా మంచి ప్రవర్తనతో కొత్త ఆలోచనలతో ప్రతి రంగంలో ఎదగాలని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు కూడా సంతరించుకోవాలని భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం ఏ ఎస్ ఐ ఎండి నన్నేమియా మాట్లాడుతూ దేశానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాధ్యతతో ముందుకు సాగాలని సందేశం ఇచ్చారు. ఈ క్రమంలో హెడ్ కానిస్టేబుల్ కూడా విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్వేతా మెడమ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాలు పెంపొందుతాయి. సమాజంలో వారి పాత్ర గురించి అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఏ.ఓ. రోహిత్ కుమార్, ఉపాధ్యాయులు, ఈ సమావేశంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు.

# బతుకమ్మ కుంట పూర్వ వైభవం సంతరించుకుంది

## హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్



సికింద్రాబాద్, జులై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ అంబర్‌పేట్‌లోని తిలక్ నగర్ బతుకమ్మ కుంట నేడు పూర్వ వైభవాన్ని సంతరించుకుందని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ చెప్పారు. ఒకప్పుడు చెట్లు, చేమలతో నిండియున్న బతుకమ్మ కుంట ప్రాంతం నేడు ఆహ్లాదకరమైన వాతావరణంతో పెద్ద పార్కు, కమిటి హాల్, పాదచారుల వాకింగ్, నూతన జిమ్ముతో సంతరించుకోబోతుందని తెలిపారు. బతుకమ్మ కుంటలో హైడ్రా ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హమంత్ రావ్, సీపీఎం కన్వీనర్ మహేందర్‌తో కలసి వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నేడు హైడ్రా కమిషన్ ఏర్పాటై ఏడాది గడిచిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో చెరువు, నాళాల కబ్జాలపై ఓ వినూత్న కార్యక్రమాన్ని జులై 19న ప్రారంభించారని గుర్తు చేశారు. చాలా మందికి అగ్రవర్ణం వారికి తొత్తు పలికి పేద కుటుంబాల వారి నడ్డి విరుస్తుందని అపోహాలను సృష్టించారన్నారు. కానీ సీఎం పేదల భూమి, ఇండ్ల జోలికి పోకుండా సరైన సమాచారం సేకరించి పేదలకు ఆదుకోవాలన్నారు. ఈ మేరకు బతుకమ్మ కుంటలోని పేద ఇండ్లను వదిలి ప్రహారి గోడను నిర్మించి ఇక్కడ ఈ కుంటను అన్ని హంగులతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సారి బతుకమ్మ సంబురాలకు స్వయంగా సీఎం విచ్చేసి ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న అన్యక్రాంత్రులపై దృష్టి సారించడంపై అభినందించారు. అతి తక్కువ 4 నెలల సమయంలో హైడ్రా డెవలప్మెంట్ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. దీనికి ప్రభుత్వ అన్ని శాఖల వారు సహకరించడంపై అభినందించారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తన విన్నపాన్ని వినిపించుకొని శ్రీకారం చుట్టడంపై హర్షం వ్యక్తం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్నప్పుడు తాను కూడా బతుకమ్మ కుంటలో ఈత కొట్టానని గుర్తు చేశారు. ఇప్పుడు బతుకమ్మ కుంట పూర్వ వైభవాన్ని సంతరించుకుందని ఆనందం వ్యక్తం చేశారు. సీపీఎం కన్వీనర్ మహెందర్ మాట్లాడుతూ కొంతమంది బీఆర్ఎస్ నాయకులు బినామీ పేర్లను సృష్టించి కబ్జాపై నిఘా వేశారన్నారు. కానీ నేడు ప్రభుత్వం పర్యవేక్షించి ప్రజలకు అన్ని విధాల సుందరమైన పార్కును ఏర్పాటు చేయడంపై తన చిన్ననాటి కల నెరవేరిందని అన్నారు. కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, హైడ్రా అధికారులు అశోక్, పాపయ్య, సుదర్శన్, తిరుమల్, శ్రీకాంత్, హైడ్రా సిబ్బంది పాల్గొన్నారు.



## బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**కాలేజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి...**

**శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు.....**

సికింద్రాబాద్, జులై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని హబ్సిగూడలోని హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డిగ్రీ కళాశాల, శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో శుక్రవారం బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకురాళ్లు చక్కగా బోనాన్ని తయారు చేశారు. విద్యార్థులు పోతరాజుల విన్యాసాలతో సందడి చేశారు. కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు అందరూ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కాలేజీ చైర్మెన్ సంజీవ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రతాప్ తదితరులు మాట్లాడుతూ గ్రామ దేవతలను పూజించడం. బోనాలు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలను ఈ బోనాలు ప్రతి బింబిస్తాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బోనాలను రాష్ట్ర పండుగా జరుపుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ హెచ్ఓడి లెనిన్ కుమార్, సరోజిని, జయలక్ష్మీ,స్వాతి, దేవిక, కాలేజీ స్టాప్ పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోండి

**జిహెచ్ఎంసి అప్రమత్తంగా పనిచేయాలి.....**

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి...**



సికింద్రాబాద్, జూలై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఎమర్జెన్సీ మాన్సూన్ టీములు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో నియమిత బృందాలు చురుకుగా స్పందిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు. మ్యాన్ హెూల్స్, నీటిలో మునిగిపోయే ప్రాంతాలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు జాగ్రత్తగా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు అవసరం లేనిపక్షంలో బయటికి వెళ్లకుండా, విద్యుత్ స్తంభాలు, నీటి ప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చనీ పేర్కొన్నారు.

## ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ కమిటీ రద్దు




సికింద్రాబాద్, జులై 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ బైలా ప్రకారం గడువు ముగిసినా క్లబ్ అలాగే కొనసాగుతున్నందున కమిటీని రద్దు చేస్తున్నట్లు సభ్యులు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సోషలాజి సెమినార్ హాల్లో సమావేశం ఏర్పరచుకుని తదుపరి కమిటీని నియమించేంతవరకు, ఏ సభ్యుడు ఓయూ నాచారం మల్లాపూర్ ప్రాంత రిపోర్టర్లు ఎక్కడ అసోసియేషన్ పేరు ఉపయోగించరాదన్నారు. అలా కాదని ఉపయోగించినచో చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో రాజశేఖర్ గౌడ్, హరీష్, తిరుమల్ రెడ్డి, ఎస్ రవి,పోలు విక్రమ్ గౌడ్, రామ్ లఖన్ శ్రీకాంత్, బొల్లెపల్లి నరసింహారాజు, దాసు గణేష్, మంచి కలపాటి దినేష్, రాగిడి కిరణ్ కుమార్, సీలోజు పణింద్ర చారి, బండారి విశ్వం గౌడ్, మహేందర్,జసడి రాజు, లక్ష్మణ్ గౌడ్, విజయ్ గౌడ్, సారా వెంకట్ గౌడ్, ఎండి జాఫర్, ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారికి పట్టు వస్త్రాలు అందించిన మంత్రి వివేక్

జూబ్లీహిల్స్, 18 జులై (వాయిస్ టుడే): బోరబండ సాయిబాబా మందిర్లో మాజీ డిప్యూటీ మేయర్ బోరబండ కార్పొరేటర్ ఫసి ఉద్దీన్ ఆధ్వర్యంలో 45 ఆలయాల్లో అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేయడం జరిగింది .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులకు పట్టు వస్త్రాలు అందించారు.. ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కరించిన విద్యుత్ అధికారులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 18: బోయనపల్లి లో చిన్నపాటి వర్షానికి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సమస్య తెలుసుకున్న వెంటనే వెంట ఉన్న ఏఎంసీ చైర్మన్ బోయిని ఎలేష్ యాదవ్. వర్షాలు లేక తల్లడిల్లుతున్న రైతన్న ఊరటగా బోయినపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వర్షం కురవడంతో విద్యుత్ అంతరాయానికి ఆటంకం కలవడంతో బోయినపల్లి గ్రూప్ రాత్రి విద్యుత్ సమస్య తెలుసుకున్న ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ సబ్ స్టేషన్ కు వెళ్లగా మండల కేంద్రంలోని బోయినపల్లి నుండి వేములవాడ వెళ్లే దారిలో విద్యుత్ సమస్య తలెత్తడంతో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎలేష్ యాదవ్ విద్యుత్ లైన్మెన్ తో పాటు ఇతర సిబ్బంది తో కలిసి విద్యుత్ సమస్య ను తెలుసుకొని విద్యుత్ సరఫరా అయ్యేవరకు వరకు అక్కడ ఉండి విద్యుత్ సమస్యలను పరిష్కరించారు .ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బందిని వర్షంలో కూడా విద్యుత్ సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నందుకు అభినందించారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

ఉమ్మడి వరంగల్ జిల్లా ( వాయిస్ టుడే )జూలై 18: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

### రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్( వాయిస్ టుడే ) 18 జూలై : జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. చెన్నారావు పేట మండలంలో 350 , మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగ్గొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, , గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ, 1078 మంది పేర్లు నమోదు, ఖిలా వరంగల్ లో 1197 రేషన్ కార్డులు జారీ, 3898 పేర్లు నమోదు, నల్లబెల్లి మండలంలో 79 రేషన్ కార్డులు జారీ, 1162 కార్డులో పేర్లు నమోదు, నర్సంపేటలో 281 కార్డులు జారీ, 2071 పేర్లు నమోదు, నెక్కొండ మండలంలో 800 రేషన్ కార్డులు జారీ, 3183 కార్డులలో పేర్లు నమోదు, పర్వతగిరి మండలంలో 323 కార్డులు జారీ, 1853 కార్డులలో పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగె%శీ% మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డులో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రజిత

ఉమ్మడి వరంగల్ జిల్లా (వాయిస్ టుడే )జులై 18 : టీఎస్ జేయూ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన జర్నలిస్ట్ పోచంపల్లి రజిత శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆమె ఎన్నికను ప్రకటించారు. రజితతో పాటు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వరంగల్ కు చెందిన జర్నలిస్ట్ తాటికొండ రజనిని ఎన్నుకున్నారు. అలాగే టీఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రజిత శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం అప్పగించి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, అన్ని జిల్లాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్ట్ నేతలు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

### వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు అవుదాం

### రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



వరంగల్ ( వాయిస్ టుడే )18 జూలై : మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం ప్రకాష్,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ

మాజి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల పౌరులకు తల్లి పేరు మీద ఒక మొక్క నాటాలని చేసిన విజ్ఞప్తిని ప్రతిధ్వనిస్తూ మంత్రి అన్నారు. ముఖ్యంగా తల్లులు తమ పిల్లల పేర్ల మీద కూడా చెట్లు నాటాలని మంత్రి కోరారు. మనం మన సొంత పిల్లల మాదిరిగానే చెట్లను పెంచితే తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆకుపచ్చ తెలంగాణ అవుతుందన్నారు. మనం మొక్కలను జాగ్రత్తగా చూసుకుంటే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు.గత సంవత్సరం 95% మొక్కలు నాటడం జరిగిందని, ఈ సంవత్సరం వన మహోత్సవంలో సంబంధిత శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా 100% మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. అటవీ ప్రాంతాల్లో పండ్ల మొక్కలను నాటి గిరిజనులకు ఉపాధి కల్పించే దిశగా ప్రణాలికలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

చెట్లను నరకడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుందని, సమయానికి వర్షాలు కురవని, అనధారికంగా చెట్లను నరకడం క్షమించదగని నేరమని మంత్రి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల భయంకరమైన క్యాన్సర్ వంటి వ్యాధులు సోకే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు విద్యార్థి దశ నుండే ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించుటకు జిల్లా యంత్రాంగం, బల్దియా ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి జరిగే ముప్పు గురించి ప్రజలను చైతన్యం కల్పిస్తూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నివారించేందుకు మనమందరం కలసికట్టుగా మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుటకు కృషి చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం ప్రకాష్,కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశు రాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొండమీది రాజన్ బాబును పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 18 : వరంగల్ జిల్లా తూర్పు 40, వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి పౌండేషన్ మరియు కన్నతల్లి వృద్ధాశ్రయమం చైర్మన్ న్యూస్ తెలంగాణ వరంగల్ జిల్లా ఇంచార్జి కొండమీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ ఇటీవల మరణించిన వార్త తెలుసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ శుక్రవారం సాయంత్రం వారి నివాసానికి వెళ్లి కొండమీది రాజన్ బాబు కుటుంబాన్ని పరామర్శించారు. గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ కొండమీది అనంతమ్మకు కోసం స్వచ్ఛంద సేవ సంస్థ మరియు వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి ఎంతోమందికి ఆకలి తిరుస్తూ వారిని ఆదుకున్నారు రాజన్ బాబు ఆదుకుంటున్నారని వారి తల్లి అనంతమ్మకు ఆత్మకు ప్రగాఢ శాంతి చేకూర్చాలని సానుభూతి తెలియజేస్తూ రాజన్ బాబు కుటుంబానికి మనోధర్యాన్ని అందించారు ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవస్థానం కమిటీ సభ్యులు తొగురు క్రాంతి, బత్తిని అఖిల్ గౌడ్, నాగపూరి సంజయ్ బాబు, కోడెం శివ కృష్ణ, వెల్ది శివ మూర్తి,ఎలగొండ రవి, బత్తిని శ్యామ్,బైరగోని మనోహర్,ఓంకార్,దాసరి సుధాకర్, బండారి సదానందం గడ్డమీది రాజేష్, కలకోట్ల రమేష్,మడూరి రాజేష్,బత్తిని నవీన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి - తహశీల్దార్ సునీతా ఎలిజబెత్



ముదిగొండ, జూలై 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలోని రాఘవాపురం ఎంపీపీఎస్ పాఠశాలను,వికలాంగుల భవిత కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన సన్న బియ్యం వస్తున్నాయా లేదా అని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజన మెనూ అమలు తీరును పరిశీలించారు. విద్యార్దులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు బుర్ర సాయి గౌడ్,ఆయా పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఉర్దూ లైబ్రరీ పట్ల పాలకుల నిర్లక్ష్యం

### ఆందోళన వ్యక్తం చేస్తున్న ముస్లిం మైనారిటీ వర్గాలు

**హాఫీజ్ జవాద్ అహ్మద్**



ఖమ్మం , జూలై 18 ( వాయిస్ టుడే) : ఖమ్మం రైల్వే స్టేషన్ , పాత బస్టాండ్ సమీపంలో ఖమ్మం నగరం నడిబొడ్డున ఉర్దూగర్ షాది ఖానా లో కొన్ని దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఉర్దూ లైబ్రరీ పట్ల పాలకులు సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారూ... అని సర్వత్ర ఖమ్మం ప్రజానికం , ముఖ్యంగా ఉర్దూ భాష అభిమానులు , ముస్లిం మైనార్టీలు తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఉర్దూ భాష , ఉర్దు పాఠకుల సంఖ్య పెంపొదించడంలో ఉర్దూ లైబ్రరీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ప్రస్తుతం ఉర్దూ లైబ్రరీ మూతబడి సుమారు ఐదున్నర సంవత్సరా కాలం. మాట్లాడితే గంగా జమున తా హే జిబ్... హిందూ ముస్లిం భాయి భాయి అంటూ 10 సంవత్సరాల పాటు పరిపాలించిన బిఆర్ఎస్ హయాంలోనే ఈ లైబ్రరీ మూతపడటం విశేషం. అసలు ముస్లిం మైనార్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమే వారి బాగోగులు చూసే పేటెంట్ హక్కు తమది అనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వచ్చి దరిదాపు సంవత్సరం పూర్తయినప్పటికీ మూతపడిన ఉర్దూ లైబ్రరీ తెరిచే విషయంలో ఎలాంటి చిత్తశుద్ధి కనిపించడం లేదు. అదేవిధంగా ముస్లింల సమస్యలను పరిష్కరించడంలో కూడా అదే నిర్లప్త ధోరణి. టిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు అధికారంలో రావడానికి దోహదపడ్డ ముస్లిం మైనార్టీల అంశాలలో ఈ రెండు ప్రభుత్వాల వైఖరి సవతి తల్లి ప్రేమను స్పష్టం చేస్తుంది. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఉర్దూ లైబ్రరీ అంశం పై వీరికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన ఆశించిన ఫలితం కనిపించడం లేదు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అప్రతిహత విజయం వెనుక నిలబడిన ముస్లిం మైనార్టీల లో నే కాకుండా ఉర్దూ భాష అభిమానులలో సైతం లైబ్రరీ తిరువకపోవడంపై తీవ్రమైన ఆగ్రహం గూడుకట్టు కొంటోంది. మైనార్టీల సమస్యల విషయంలో ఉత్త వాగ్దానాలు కాకుండా చర్యలు చేపట్టాలని ఖమ్మం నగరం లోని ముస్లిం మైనార్టీలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ అంశంపై జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్పందించి , ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్నటువంటి ఉర్దూ లైబ్రరీ భవనాన్ని తిరిగి తెరిపించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో దీనికి తగిన ఫలితాన్ని కాంగ్రెస్ పార్టీ అనుభవించాల్సి ఉంటుందని ప్రజలు, భాష ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇతర ముస్లిం మైనార్టీ నాయకులు దీనిపై దృష్టి సారించి , ఖమ్మం నగరంలో మూతబడ్డ ఉర్దూ లైబ్రరీను తెరిపించే విధంగా కృషి చేయాలని ఖమ్మం ప్రజానీకం , భాష అభిమానులు నగర ముస్లిం మైనార్టీలు కోరుతున్నారు.

# మహిళల సమస్యల పరిష్కారంకై పోరాడుదాం

## ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపు




ఖమ్మం , ఏప్రిల్ 18 ( వాయిస్ టుడే ) : అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఖమ్మం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు శుక్రవారం ఖమ్మం సుందరయ్య భవన్లో ప్రారంభమైనాయి. ప్రారంభానికి ముందు సంఘం జెండాను సీనియర్ నాయకురాలు దొండేటి సుగునమ్మ ఎగురవేశాలు. అనంతరం మెరుగు రమణ అధ్యక్షతన ప్రారంభ సభ జరిగింది .ఈ సభలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ మహిళలు విద్యా, వైద్యం, ఉపాధి ,శాస్త్ర ,సాంకేతిక, రంగాల్లో అభివృద్ధి చెందుతున్నా సమాజంలో సమానంగా చూడడంలో నేటికీ వివక్షత కొనసాగుతుందని దీనికి కారణం పాలకుల నిర్లక్ష్యమని ఆమె అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహిళలపై అత్యాచారాలు, హత్య, హింస, పెరుగుతుందని సనాతన ఆచారాల పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేస్తున్నారని ఆమె అన్నారు. ఇందులో భాగమే ఇటీవల బెంగాల్ ఆర్ జి కాలేజీలో ట్రైనీ డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేశారని, ఇటీవల లా కాలేజీలో విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపారు మహారాష్ట్ర పూణేలో ప్రొఫెసర్ వేధింపులతో అమ్మాయి చనిపోవడం బిజెపి అవలంబిస్తున్న ఉదాసీనత, నిర్లక్ష్యం, కారణమన్నారు .కత్వా, ఉన్నావా ఘటనలు చూసిన బిజెపి నైజం తెలుస్తుంది అన్నారు. ఏ గతంలో చూసిన దోషులను కాపాడుతూ మహిళలు కట్టుకునే బట్టల మీద వారి ఆచారాల మీద మాట్లాడుతున్నారని ఆమె విమర్శించారు. శాస్త్రీయ ఆలోచనలను, డార్విన్ సిద్ధాంతాన్ని , పాఠ్యఅంశాల నుండి తీసేసి అశాస్త్రీయ, మూఢ విశ్వాసాలను, పాఠ్యపుస్తకాలలో అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలను మహిళలు వ్యతిరేకించాలని ఆమె అన్నారు.మోడీ అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని చెప్పి నిత్యవసర వస్తువుల ధరలన్నీ మూడు రేట్లు, నాలుగు రేట్లు, పెరిగి సాధారణ ప్రజలకి నిత్యవసర వస్తువుల ధరలు అందుబాటులో లేవు అన్నారు. మహిళలు పౌష్టికాహారం లేక, నూటికి 48 శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారని, ప్రభుత్వ ఆరోగ్య శాఖ లెక్కలే రిపోర్టులు ఇస్తున్నాయని ఆమె అన్నారు. వైద్యం అందుబాటులో లేక మహిళలు చనిపోతున్నారని కాపాడే చర్యలు ప్రభుత్వం దగ్గర లేవన్నారు. 27% పిల్లలకు పౌష్టికాహారం లేక రక్తహీనతతో బాధపడుతున్నారని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం రక్షణ చర్యలు లేవు అన్నారు. మహిళలు పిల్లలు పేదలు ఆరోగ్యంగా ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని ఆమె డిమాండ్ చేశారు .ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వైద్యం కోసం కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల సాధికారికకు కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను తక్షణ అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామాలలో వ్యవసాయంలో పని దినాలు తగ్గినందున ఉపాధి హామీ పనికి బడ్జెట్ పెంచాలని సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకూలి 600 రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని, ఆమె డిమాండ్ చేశారు. అలా ఉపాధి కల్పించినప్పుడే మహిళ ,పేదల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వం తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, పేదల ఆచారాల మీద,క నిబంధనలను పెట్టి మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని బిజెపి ఎడల మహిళలు జాగ్రత్త వహించాలని ఆమె అన్నారు. మహిళా వ్యతిరేక ,రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక, విధానాలపై ఐక్యంగా మహిళలు పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం, డ్రగ్స్, ను అరికట్టడంలో విఫలమయ్యారని దశలవారీగా మద్యాన్ని డ్రగ్స్ ను నిషేధించాలని ఆమె డిమాండ్ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రకటనలు చేస్తున్నారని కోటి మందికి ఉపాధి కల్పించకుండా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఆరోగ్యం, అందించకుండా ఎలా కోటీశ్వరులను చేస్తారని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆచరణలో అమలయ్యే పథకాలను మహిళలకు వర్తింపజేసి ఆర్థిక అభివృద్ధికి విధివిధానాలు రూపొందించి మహిళా పారిశ్రా మిక విధానాలను అమలు చేయాలని మహిళా సాధికారతకు ఉన్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఆమె ఖండించారు. మల్లన్న మాటలు వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎవరైనా సమాజంలో భాగంగా ఉన్న మహిళలను గౌరవించాలని ,రక్షణ ఉపాధి కల్పించడంలో పాలకులు తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుగ్గ వీటి సరళ, రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, సంఘం జిల్లా ఆఫీసు బేరర్స్ ఎండి మెహ్రూనీసాభేగం ,పి నాగ సులోచన, పి ప్రభావతి, శీలం కరుణ, పి సుమతి, కే అమరావతి, జి సునీత, జి రజిత ,బెల్లం లక్ష్మి ,ఐద్వాజిల్లా, మండల, నాయకురాలు పాల్గొన్నారు. అనంతరం క్లాసులను మల్లు లక్ష్మి బండారు రమేష్ బోధించారు. క్లాసులకు సంఘం జిల్లా కార్యదర్శి బండి పద్మ గారు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ క్లాసులు ఈరోజు, రేపు. జరగనున్నాయి.




## నేడు కాంగ్రెస్ పాలనలో మాకు గౌవరం దక్కింది...

### ముగ్గులు పోస్తూ బాధలు,అవమానాలు గుర్తొచ్చి కన్నీరు పెట్టుకున్న లబ్ధిదారులు...

### కార్యక్రమాన్ని ప్రారంభించిన తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు, (బుల్లెట్ బాబు) ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్, ఇందిరమ్మ ఇల్ల కమిటీ

ముదిగొండ మండలం జూలై 18 వాయిస్ టుడే : సొంత గూడు అనేది ప్రతి ఒక్కరి కల ఎన్నో సంవత్సరాలుగా సొంత గూడు లేక ఎన్నో బాధలను, అవమానాలను ఎదుర్కొని నేడు కాంగ్రెస్ పాలనలో తమకు ఇందిరమ్మ ఇల్లతో వారికి ఒక గౌరవం దక్కిందని కన్నీరు పెట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. మండల కేంద్రమైన ముదిగొండలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గుల పోసే కార్యక్రమాలన్ని అధికారులు, మండల నాయకులు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు (బుల్లేట్ బాబు), ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టి నేడు వారి గుండెలో చివరి శ్వాస వరకు నిలిచిపోతారని, రాష్ట్ర ప్రభుత్వములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనేదే ప్రభుత్వం ఒక ధ్యేయమని అందులో భాగంగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పదంలోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నేడు ముగ్గులు పోస్తుంటే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబాల కళ్ళలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీతా ఎలిజబెత్ , ఇందిరమ్మ ఇల్లు సూపర్డెంట్ గంట భాస్కరరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య, బిసి సెల్ అధ్యక్షులు బూరుగు శ్రీను, కొమ్ము నర్సింహా రావు, మల్లెల ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టకూరి శ్రీను, నాయిని వెంకన్న, బలంతు వెంకన్న, ఇరుకు ప్రభాకర్, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ, వేల్పుల హరికృష్ణ, నాగరాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, టీడీపీ జిల్లా నాయకులు మదాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఇరుకు నాగేశ్వరావు, ఇరుకు ఉప్పలి, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టకూరి సురేష్ తదితరులు ఉన్నారు.



## విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం ఎందుకు..?

మహబూబ్నగర్ జిల్లా, జూలై 18 : (జడ్చర్ల) నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న దయ పంతుల పల్లి గ్రామం సమీపంలో ప్రమాద శరతుగ విద్యుత్ జంక్షన్ ట్రాన్సారం గ్రామ సమీపంలో ఉన్నందువలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేసే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



## యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి

నిజామాబాద్ రూరల్,ఇందల్వాయి, జూలై 18: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని కోరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, యాదవ సంఘనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,ఇందల్వాయి యాదవ సంగం అధ్యక్షులు గొల్ల లింగం,యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు.



## న్యూ లక్ష్మీపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

ముదిగొండ మండలం జూలై 18 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆనాడు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉండి తెలంగాణ రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు చూసి చలించి ఇల్లు లేని నిరుపేదల యొక్క కష్టాలు తీర్చాలని సదుద్దేశంతో ఆనాటి హామీలలో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500ఇళ్లను కేటాయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం న్యూ లక్ష్మీపురం గ్రామపంచాయతీలో ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమాలను మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పాలనలో సొంతిల్లు నిర్మించుకుందామనుకున్నా పేదవాడి కలను కలగానే చేస్తూ కాలయాపన చేసి ఆనాటి ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలను మోసం చేసిందని కానీ నేడు ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపేదవారి సొంత ఇంటి కలను నిజం చేస్తూ ఈరోజు గ్రామ గ్రామాన పండగ వాతావరణంలా ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమాలను మొదలు పెట్టడం జరిగిందని ఇందుకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, జిల్లా నాయకులు సామినేని వెంకటయ్య, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ అజ్గర్, మాజీ జెడ్పిటిసి పసుపులేటి దేవేంద్రం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వల్లూరు భద్ర రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పల్లెపొంగు రమేష్, మండల నాయకులు ఇలవల పుల్లారెడ్డి, పోతురాజు పురుషోత్తం యాదవ్, జెట్టి వినోద్, మారుతి వీరయ్య, సయ్యద్ రఫీ, కొట్టే శ్రీనివాసరావు, కోరట్ల పద్మ, శ్రీరాములు, నాగుల్ మీరా పంచాయతీ కార్యదర్శి దేగల సురేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అబ్దుల్లా అహ్మద్, రాంబాబు, నజీర్ పాల్గొన్నారు.

## వన మహెూత్సవంలో మొక్కలు నాటిన ఎంపీడీఓ,తహశీల్దార్

ముదిగొండ మండలం జూలై 18 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలో వన మహెూత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,ఇందిరమ్మ ఇల్ల సూపరిండెంట్ గంట భాస్కర్ రావు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి పెంచితేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ వంతుగా మొక్కలు నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా ఎంపీడీవో కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు

### ఇప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు వంద సీట్లు ఖాయం

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఖతం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్స్





ఖమ్మం, ఏప్రిల్ 18 ( వాయిస్ టుడే): ఓటు వేసిన పాపానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమను కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైంది ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు తెలంగాణలోని ప్రతీ రంగాన్ని, ప్రతీ ఒక్కరిని కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది అందుకే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడానికి రెడీగా ఉన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దాకా తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎంత అడ్డగోలుగా మాట్లాడినా, ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ అమలు చేసినా వదిలిపెట్టేది లేదు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి పటిష్ట పునాదులు ఏర్పాటు చేయాలని లక్ష్యంతో కేసీఆర్ పది సంవత్సరాలు పనిచేశారు. వ్యవసాయం, సాగునీరు, పట్టణ అభివృద్ధి, పల్లె ప్రగతి, విద్యా, వైద్యం, గిరిజన, దళిత సంక్షేమం, మైనార్టీ, మహిళలతోపాటు బలహీన రంగాలకు సంక్షేమం కోసం పనిచేసి ప్రతి రంగంలో భారతదేశానికి తెలంగాణను ఆదర్శంగా నిలిపాము.

ఇవాళ తెలంగాణ పాటిస్తే రేపు దేశం అనుసరిస్తుంది అన్నట్టు పని చేశాము. 2014లో కేవలం 63 సీట్లు సాధించిన బీఆర్ఎస్ పార్టీ 2018 నాటికి 88 సీట్లను గెలుచుకుంది. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలను నమ్మి 2023లో మాత్రం ప్రజలు వారికి అధికారాన్ని కట్టబెట్టారు. బోగస్ మాటలతో రైతులను, ఆగం పట్టించింద్రు. రాహుల్, ప్రియాంక గాంధీలను పిలిపించి యూత్ డిక్లరేషన్ పేరిట నిరుద్యోగులను బురిడీ కొట్టించారు. ఫ్రీ బస్సు, నెలకు రూ. 2500, తులం బంగారం పేరుతో ఆడబిడ్డలను దగా చేశారు.

పెద్ద మనుషుల్లో ఇద్దరికీ నెలకు రూ. 4,000 పెన్షన్ ఇస్తామని వాళ్లను కూడా ఘోరంగా మోసం చేశారు.

42% రిజర్వేషన్ల పేరుతో, బీసీ సబ్ ప్లాన్, లక్ష కోట్ల బడ్జెట్ అని చెప్పి బీసీలను మోసం చేశారు.

ఖమ్మంలో ఉన్న ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా 2023లో పార్టీకి నష్టం జరిగింది. ఓటు వేసిన పాపానికి కాంగ్రెస్ కాటేసి కాటికి పంపుతుందన్న నిజం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. ఈరోజు ఎన్నికలు జరిగితే 100 సీట్లతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారన్న నిజం కాంగ్రెస్, బీజేపీలకు తెలుసు. ఇంత నీచమైన రాజకీయాలు ఉంటాయని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా ఊహించలేదు. అందుకే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసే రీకాల్ వ్యవస్థను రాజ్యాంగంలో పెట్టలేదు. అందుకే తెలంగాణ ప్రజలు మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓపిగ్గా భరించాల్సి వస్తుంది.

ఒక్క తప్పు ఓటు వేసినందుకు ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సి వస్తుందని తెలంగాణ ప్రజలకు అర్థమైంది. ప్రతినాయకుడు ఉంటేనే నాయకుడి విలువ తెలుస్తుంది. గుర్రం విలువ తెలవాలంటే గాడిదను చూడాలి.

## లిఫ్టులకు నిధులు మంజూరు చేయండి

ఎమ్మెల్యే పద్మావతికి మెమోరాండం



కోదాడ , జూలై 18(వాయిస్ టుడే ప్రాథమిక). కోదాడ నియోజక వర్గంలో గల సాగర్ ఎడమ కాలువపై గల ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయాలని కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమాదఉత్తం పద్మావతి రెడ్డి కి మెమోరాండం ఇస్తున్న కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఒక్క వంతల ప్రభాకర్ రావు, మిట్టగణుపుల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతునికి జర్నలిస్టుల పూజలు




కృష్ణా జిల్లా ప్రతినిధి(హనుమాన్ జంక్షన్ : ) జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసేందుకు వెళుతున్న సందర్భంగా జంక్షన్ లో జర్నలిస్టులు అభయాంజనేయ స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే నాయకులు అట్లూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి రాజశేఖర్ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ జర్నలిస్టు శనివారం ఉదయం ఢిల్లీ బయలు దేరి వెళుతున్నారు. ఈ నేపద్యంలో స్వామివారి ఆశీస్సులు కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు అట్లూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, పల్లెపు అంకమ్మ బాబు , గోవాడ సునీల్, ఇంటి దేవ సహాయం, దరావత్ హరికృష్ణ , కొమ్మూరి పవన్, భాగ్యరాజు, కోట సురేష్ , వల్లూరి చక్రవర్తి, దాసరి చెంచు కృష్ణ, నల్లగంచు రామకృష్ణ, కిషోర్, దరావత్ రాజగోపాల్, నేమాల శ్రీధర్ , ఆకుల లక్ష్మి శ్రీను, కత్తుల రమేష్, లంక రమేష్, మలిశెట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## మానవతా సంస్థ వితరణతో మహిళకు కృత్రిమ కాలు

కృష్ణా జిల్లా ప్రతినిధి: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ–గన్నవరం యూనిట్ ఆర్థిక సహకారముతో గన్నవరం కు చెందిన కొనకళ్ళ రామతులసి కి కృత్రిమ కాలు అందచేసినట్లు హీల్ సంస్థ సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. మండలం లోని, తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ మరియు గన్నవరం మానవతా యూనిట్ అధ్యక్షులు వీసం ప్రసాదరావు చేతుల మీదుగా కృత్రిమ కాలును అందచేశారు. ఈ కార్యక్రమం లో మానవతా – గన్నవరం యూనిట్ చైర్మన్ మదుపల్లి బాలకృష్ణ మూర్తి, కన్వీనర్ కర్రా వరప్రసాద రావు, కార్యదర్శి వడ్లమన్నాటి వెంకటకృష్ణ మోహన్, సంయుక్త కార్యదర్శి వడ్లమూడి వెంకటేశ్వరరావు, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల... జూలై 18(వాయిస్ టుడే)శంకర్ పల్లి మండలం ఎల్వర్తి గ్రామంలో 41 లక్షల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

### మాజీ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, జూలై 18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో మున్నూరు కాపు జిల్లా కమిటీ ఆద్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విసృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు.ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నాయన్నారు. మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి దాడులు చేపడుతున్నారన్నారు, జైళ్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కులుస్థులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మున్నూరు కాపు కులగనన చేపట్టాలి, మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, మున్నూరు కాపు అధికారులపై దాడులు ఆపాలని, కాచిగూడ పరిధిలో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహాన్ని ప్రభుత్వ అదీనం నుండి తీసివేసి ట్రస్ట్ కు అప్పగించాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్, జిల్లా గౌరవ అధ్యక్షులు గంగుల సుధాకర్, అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్ పురుమళ్ళ శ్రీనివాస్ బొమ్మ రాత్రి రాజేశం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్లపల్లి శ్రీనివాస్ గంప వెంకన్న పొనుగంటి మల్లయ్య గాజుల వెంకటేశ్వర్లు నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి సునీల్ సత్తినేని శ్రీనివాస్ బొల్లం లింగమూర్తి దామెరకొండ సంతోష్ బండి దీపక్ ప్రశాంత్ మున్నూరు కాపు ఎంపీటీసీఎల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ అడ్వకేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాయకులు గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## భూ అక్రమణ పై చర్య తీసుకోవాలి

బిజెపి భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్రెడ్డి డిమాండ్



వాయిస్ టుడే ప్రతినిధి జులై 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా జనగాం జిల్లా సరిహద్దు భూమినీ అక్కన్నపేట్ మండల్ పరిధిలోని సరిహద్దు లో గల భూమిని జనగాం జిల్లా కు చెందిన బొత్తలపర్రె గ్రామానికి చెందిన వారు 150 నుండి 200 ఎకరాల వరకు అక్రమించుకున్నారు కానీ అక్కన్నపేట మండలానికి చెందిన రెవెన్యూ శాఖ వారు పలుమార్లు వివరణ కోరిన దాటవేత దోరినితో మొద్దు నిద్రపోతున్నారు తప్ప సరైన సరిహద్దులు పెట్టి అట్టి భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన రెవెన్యూ వారు నిమ్మకు నీరు ఏతిట్టుకూడా వ్యవహరిస్తున్నారు తేదీ 22 /05/ 2025 నాడు రెండు జిల్లాల సర్వేలు పంచనమ్మ చేయగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలానికి చెందిన 150 నుండి 200 ఎకరాలు భూమిని బోతలపర్రే గ్రామానికి అప్పగించడం జరిగింది అందులో గిరిజనులకు పట్టా ఇచ్చిన భూమిలో కూడా తరిగొప్పుల మండలానికి అప్పగించడం జరిగింది ఈ యొక్క సర్వేర్లు జనగాం సర్వేర్ లకు కుమ్మకై అక్కన్నపేట మండలానికి చెందిన భూమిని తప్పుడు పంచనామా ను ఇవ్వడం జరిగింది ఆ యొక్క పంచనాలను ఆపి మళ్లీ రీసర్వే పెట్టాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధికారులకు డిమాండ్ చేశారు ఆర్ ఐ ఎమ్మార్వో సర్వేర్ లకు ఏమాత్రం సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు వాస్తవాలు గ్రహించి తప్పుడు పంచనామను ఆపి రిసర్వే చేయించాలని కోరారు 2008 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్లు చెప్పిన హద్దులను పక్కనపెట్టి ఇప్పుడు వచ్చిన దొంగ సర్వేర్లు తప్పుడు పంచనామాలు ఇచ్చి ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు అన్యాయం జరుగుతుందని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ పార్టీ నాయకులు మోహన్ నాయక్ కళ్యాణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ పుష్పలత బిఆర్ఎస్ భాయ్ హస్తంకు హాయ్



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జులై 18 (జడ్చర్ల) : బీఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్లు లలితా నాగరాజు, ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీలో సీఎం రేవంత్, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమక్షంలో జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత బీజేపీ కౌన్సిలర్ లలితా నాగరాజు, బీఆర్ఎస్ కౌన్సిలర్ గుండు ఉమాదేవి,కాంగ్రెస్ పార్టీలో చేరారు.హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ జడ్చర్ల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేపట్టిన పనులు కృషి చేస్తున్నాడు ప్రభుత్వాలతో పోలిస్తే ఎక్కువ నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం నన్ను ఆకర్షించింది. ప్రజల ఆకాంక్షల మేరకు నేనూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ప్రభుత్వ అండగా ఉంటుంది::ఎమ్మెల్యే

కోదాడ ,జూలై 18(వాయిస్ టుడే ప్రతినిధి). జర్నలిస్టు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన పిడమర్తి గాంధీని జిల్లా జర్నలిస్ట్ నాయకులు అంజన్ గౌడ్ తో కలిసి సన్మానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు..



# పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం

**వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి!**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-18వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించినఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని రెండు వేల ఇరవై మూడు సంవత్సరంలో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవత్సరమే తొంభై రెండు శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా మూడు వందల మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా ఐదు ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజుల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరిసించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మిస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. నూట నలభై కోట్ల జనాభా ఉన్న దేశం మనదని మన దేశంలో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సైతం రాణించాలని గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయాలన్నారు. సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని వారి సహకారంతో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. ఆర్టీవో బి.గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్, బషీరుద్దీన్ మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , వేగోళం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, , దామోదర్ రావు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ కేజీబీపీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడి నై వస్తున్నా! జెడ్పిటిసిగా ఆశీర్వదించండి!

**సేవ చేసే భాగ్యం కల్పించండి!**

**ఆపద ఎక్కడ ఉంటే అక్కడ తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఉంటాడు!**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-18వాయిస్ టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సుల్తానాబాద్ జిల్లా పరిషత్ సభ్యునిగా, సేవకుడు నై వస్తున్నానని, సేవ చేసే భాగ్యం కల్పించాలని,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, సామాజిక సేవకులు, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ సుల్తానాబాద్ మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తాను గత ఇరవై సంవత్సరాల సుదీర్ఘకాలంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, ఎంతోమంది నిరుపేద విద్యార్థిని విద్యార్థుల చదువుల కోసం, ఆర్థిక సహాయం చేయడమే కాకుండా, ఎంతోమంది నిరుపేద మహిళల వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిఆదుకున్నానన్నారు. ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అక్కడ ఉంటాడని స్పష్టం చేశారు. రానున్న సుల్తానాబాద్ మండల బీసీ రిజర్వు స్థానం నుండి బి ఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, మహిళలు, యువత, తనకు మద్దతు తెలిపి జిల్లా పరిషత్ సభ్యునిగా అధిక మెజార్టీతో గెలిపించాలని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మండల ప్రజలను అభ్యర్థించారు. తనను గెలిపిస్తే ఏ ఆపద ఉన్నా కానీ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కారం చేసే బాధ్యత తన భుజాన వేసుకుంటానని, మండలానికి పెద్దన్నగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో తాను సామాజిక సేవ కార్యక్రమాలు చేశానని, అన్ని గ్రామాల సమస్యలు తెలుసునన్నారు. అంతేకాకుండా తన తండ్రి తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ మరణానంతరం, తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఏర్పాటుచేసి, వెయ్యి కి పైగా సామాజిక సేవ కార్యక్రమాలు చేసినట్లు మనోజ్ గౌడ్ తెలిపారు. తనను గెలిపిస్తే మండలంలో ఏ సమస్య లేకుండా అన్నిసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా పరిషత్ సభ్యునిగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోటు బుక్స్ పంపిణీ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జులై-18వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లోని జెడ్పి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా నోటు బుక్కులతో పాటు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లయన్ వలస నీలయ్య సహకారంతో ఐదు వేల రూపాయల విలువగల నోటు బుక్కులను అధ్యాపక బృందం సమక్షంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు పట్టుదల, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పే నాణ్యమైన విద్యను నేర్చుకుని, పరీక్ష సమయంలో ఎలాంటి ఆందోళన చెందకుండా, తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ సమాజంతో పాటు దేశం గర్వించే గొప్ప పౌరులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించినందుకు సంతోషిస్తూ, లయన్స్ క్లబ్ ద్వారా సమాజానికి అనేక రకాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు పూసాల సాంబమూర్తి, కార్యదర్శి ఎరబెల్లి సుధీర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యాపకులు సతీష్, స్వర్ణలత, సారయ్య లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..





## మండలంలో సిపిఐకి తిరుగులేదు

**- గ్రామ గ్రామాన సిపిఐ జెండా ఎగరాలి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం లోని హమాలీ కాలనీ నందు సిపిఐ మండల 4వ మహాసభ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీ పురుడు పోసుకున్న గడ్డ లక్ష్మీదేవిపల్లి మండలం అన్నారు. మండలంలో పలు ప్రాంతాల అభివృద్ధికి సిపిఐ పార్టీ నాటి నుండి నేటి వరకు అనేక రకాల పోరాటాలను నిర్వహించి ప్రజల శ్రేయస్సే పరమావధిగా భావించి సమస్యల పరిష్కారం దిశగా పని చేసిందని తెలిపారు. మండలంలో పోడు భూములు, అంబసత్రం భూముల సమస్యల పరిష్కారానికి సైతం భారత కమ్యూనిస్టు పార్టీ ముందుండి ప్రజల పక్షాన నిలబడిందని గుర్తు చేశారు. మండలంలో పలు ప్రాంతాలను సిపిఐ పార్టీ నిర్మించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బాటలు వేసిందని తెలిపారు. మండలంలో ఎటువంటి ఎన్నికలనైనా జయించగలిగే పటిష్టమైన నాయకత్వాన్ని కలిగి ఉందన్నారు. ఈ ప్రాంతం పూర్తి ఏజెన్సీ ప్రాంతమై ఉన్న ఇక్కడి ప్రజల అభివృద్ధికి ఎటువంటి ఆటంకం లేకుండా ప్రజాసేవే ముఖ్యమని భావించే నాయకత్వాన్ని కలిగి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా హమాలి సంఘం నాయకులు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర, సలిగంటి శ్రీనివాస్, వెంకట నరసయ్య, లక్ష్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, గోవిందు,లింగయ్య, రవి, ఉపేందర్, కృష్ణ, రాజు, పూర్ణచందర్ రావు, రాంప్రసాద్, మాధవ్ రావు, కరిష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, మంద నిర్మల, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలి

**నీటి సమస్యని పరిష్కరించాలి,**

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి నిధులను కేటాయించాలి**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 18: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి జె.గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద విద్యార్థులకు ప్రభుత్వం కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన టాయిలెట్స్ మరుగుదొడ్లు ప్రయోగశాలలు లేకపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమవుతున్న పరిస్థితి కోల్పోతున్నారు అని అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని, సమస్యల వలయంగా మారుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం , వీటికి ప్రధాన కారణం అని అన్నారు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్.వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో నాయకులు వి. భార్గవ్. ఎం. రాహుల్. డి ప్రణయ్ మహేష్ జి.గీతాంజలి శైలు.తదితరులు పాల్గొన్నారు



## మాడవీధుల విస్తరణ పనులు వేగవంతం చేయాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 18: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న మాడవీధుల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం భద్రాచల పర్యటనలో భాగంగా మంత్రి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాడవీధుల అభివృద్ధి ప్రణాళిక, ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతి తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం

మంత్రి మాట్లాడుతూ, భద్రాచల రామాలయం రాష్ట్రానికి ఆధ్యాత్మికంగా అత్యంత ప్రాధాన్యమున్న స్థలం. ఇక్కడికి వేలాదిగా భక్తులు వస్తారు. వారి కోసం చేపడుతున్న మాడవీధుల విస్తరణను ఏ మాత్రం ఆలస్యం చేయకూడదు. పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలి అని అన్నారు. మాడవీధుల విస్తరణలో భాగంగా పరిహారం ఇచ్చిన ఇండ్లను తక్షణమే తొలగించాలని, ప్రజలతో సంప్రదించి శాంతియుతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. దీనితో పాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఈ ప్రణాళిక భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలకు మార్గదర్శకంగా ఉండేలా రూపొందించాలన్నారు. మంత్రి పర్యటనలో జిల్లా అధికారులు, పంచాయతీ సిబ్బంది, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల ఇంజినీర్లు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా బోనాల పండుగ జరుపుకోవాలి

**అధ్యక్షతన మేడిపల్లి సిఐ ఆర్. గోవింద్ రెడ్డి.**

వాయిస్ టుడే న్యూస్, జులై 18 మేడిపల్లి : బోనాల పండుగ సందర్భంగా మేడిపల్లి ఇన్స్పెక్టర్ ఆర్ గోవిందా రెడ్డి, అధ్యక్షతన వివిధ ఆలయాల చైర్మన్ లతో మరియు ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో ప్రజలు బోనాల పండుగను శాంతియుత మార్గంలో జరుపుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బందోబస్తు ఏర్పాటు లపై చర్చించడం జరిగింది. అల్లరిమోకలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఇట్టి సమావేశంలో వారికి తెలియపరచడం జరిగింది. ఈ సమావేశానికి వివిధ కాలనీ చైర్మన్లు, ఆలయ చైర్మన్లు మరియు ఆర్గనైజర్లు, ఎస్సైలు వీరబాబు ,తిరుపతి, ఉదయ భాస్కర్, యాకన్న పాల్గొనడం జరిగింది.



## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ... విద్యా ప్రమాణాలు మరింతగా పెంచాలి

**- దేవరకద్ర యం ఈ ఓ బలరాం**

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా 18 (పాలమూరు) : దేవరకద్ర మండల విద్యాధికారి ( యం ఈ ఓ) బలరాం శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవరకద్ర మండల పరిధిలోని హాజిలాపూర్ లోని ప్రాథమికోన్నత పాఠశాల,లక్ష్మీ పల్లి, బస్వాయిపల్లి లోని ప్రాథమిక , ఉన్నత పాఠశాలలను యం ఈ ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల లోని ఉపాధ్యాయుల బోధన తీరును, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలను యం ఈ ఓ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పాఠశాలల హెచ్ యం లు , ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మరింతగా పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థికి తెలుగు, ఆంగ్లం లలో చదవడం, రాయడం , గణితంలో చతుర్విద ప్రక్రియలు ఖచ్చితంగా రావాలని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా అవసరమైన బోధనాభ్యాసన సామగ్రిని ఉపయోగించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం అమలుకు సంబంధించి ఎఫ్ ఆర్ ఎస్, యం డి యం యాప్ లలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంగా ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 19 జూలై 2025



## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మ రథయాత్ర

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 18 : శుక్రవారం మహంకాళి అమ్మ అమ్మవారి రథయాత్ర భక్త భక్త మహాశయుల సమక్షంలో అంగరంగ వైభవంగా పాదయాత్ర కొనసాగింది అనేకమంది మహిళలు కల నృత్యాలు మధ్య అమ్మవారి రథయాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణం బూడిదగడ్డ బస్తిలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు 1963 సంవత్సరంలో పాశి కులస్తులచే ప్రతిష్టింపబడి 1955 సంవత్సరం నుండి శ్రీ నరేంద్ర భవాని స్వామి వారి ఉపవాస బలంతో దినదిన ప్రవర్ధమానంగా వెలువందుతూ భక్తుల పాలిట కొంగుబంగారమై వెలసిల్లే చల్లని తల్లి శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారు ప్రతి సంవత్సరం వార్షికముగా నిర్వహించే ఆషాడ మాస బోనాల జాతర భక్తుల సహాయ సహకారంతో అత్యంత వైభవముగా జరిపించుటకు అమ్మవారి ఆజ్ఞగా నిశ్చయించడం అయినది కావున భక్త మహాశయువులందరూ బోనాల జాతర ఉత్సవములు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిరోజు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి మీ శక్తి కొలది ధన ద్రవ్య వస్తు సంపూర్ణ సహకారం అందించి అమ్మవారు అనుగ్రహమును పొంది తరించగలరని కాశి ఉపాసకులు శ్రీ నరేంద్ర బావని స్వామి అన్నారు 16 తారీఖున శ్రీ ఉప్పలమ్మ కొలువు 17 తారీఖున మైసమ్మ కొలుపు 18 తారీఖున శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి రథోత్సవం 19 తారీఖున శ్రీ బడారి దుర్గమ్మ దేవి కొలువు 20వ తారీఖున మహా చండి హెూమం ఈ కార్యక్రమాలు అన్నిటికి భక్త మహాసేయులు పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలని శ్రీ నరేంద్ర భవాని స్వామి అన్నారు.

## పాము కాటుతో వృద్ధుడు మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా జూలై 18: (జడ్చర్ల )రాజాపూర్ మండలంలోని కుచర్కల్ గ్రామంలో పాము కాటుతో వృద్ధుడు మృతి చెందడం జరిగింది. శుక్రవారం సాయంత్రం కుచర్కల్ గ్రామానికి చెందిన ఎర్ర నర్సింలు వయసు 70 సంవత్సరాలు ఇంట్లో కోడిని పొదిగేయడంతో సాయంత్రం దానిని చూడానికి వెళ్లిన వృద్ధుడు నరసింహులు ను కోడిగుడ్ల పై ఉన్న నాగుపాము వృద్ధుడిని కాటు వేయడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## బీసీ సంక్షేమ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యా ప్రయత్నం

### ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది






వాయిస్ టుడే ప్రతినిధి జులై 19 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహమునకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య ప్రయత్నం చేశారు వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆనంద్ మనోజ్ ఇద్దరు విద్యార్థులు కరీంనగర్ ఇక్కడ బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు అయితే నిన్న రాత్రి హాస్టల్ నుండి బయటకు వచ్చి సిగరెట్ తాగారని దానిని ఎస్సీహాస్టల్ వాచ్మేన్ ఫోటో తీసి సంబంధిత వార్డెన్ కు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కు పంపారని దానితో ప్రిన్సిపల్ మందలియడంతో తమ తల్లిదండ్రులకు ఎక్కడ చెప్తారు అని భయంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేశారని అందిన సమాచారం కానీ స్కూల్లో టీచర్ను ఫోన్లో సంప్రదించగా అసలు వాళ్లు పది రోజుల నుంచి స్కూలుకు రావడంలేదని ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలిపారు కానీ వార్డెన్ వారు సిగరెట్లు ఇతర అలవాట్లు ఉన్నారని దానితో మందలించడంతో ఇలాంటి ప్రయత్నం చేశారని చెప్పసాగాడు మరి ఇందులో ఎంత నిజం ఉందో ఎంత అబద్ధం ఉందో పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉంది మరి హాస్టల్ వార్డెన్ పిల్లలు రాత్రి సమయాల్లో బయటకు వెళ్తుంటే ఏం చేస్తున్నారు మరియు పిల్లల స్కూల్ కి వెళ్లకుంటే వారిని స్కూలుకు పంపించే బాధ్యత వార్డెన్కాదా? ఒకవేళ పిల్లలు వినకపోతే వారి తల్లిదండ్రులను పిలిపించి వారితో కౌన్సిలింగ్ ఇప్పించాలి కానీ అవి ఏమి వార్డెన్ చేయలేదు అసలు వార్డెన్ హాస్టల్ రోజు వస్తున్నాడా లేదా అని గుసగుసలు వినబడుతున్నాయి మరి ఇదంతా జరుగుతున్న అధికారులకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆ వార్డు ప్రజలు మాట్లాడుకుంటున్నారు మరి ఇకనైనా అధికారులు స్పందించి అసలు ప్రభుత్వ బీసీ హాస్టల్ లో ఏం జరిగింది పిల్లలు ఆత్మహత్యానికి ఎందుకు పాల్పడ్డారు కారణాలను విశ్లేషించి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు అయితే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆనంద్ మనోజ్ ఇద్దరినీ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేయించి తదుపరి వైద్య పరీక్షలు కరీంనగర్ పంపడం జరిగింది పరిశీలించిన వైద్యులు విద్యార్థులు క్షేమంగా ఉన్నారని వారికి ఇబ్బంది లేదని వైద్యులు తెలపడం జరిగింది ఇకనైనా అధికారులు ఉపాధ్యాయులు హాస్టల్లో ఉంటున్న పిల్లలపై శ్రద్ధ చూపి వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలని కోరుకుందాం.

# ఘనంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ జులై 18 ( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ శిఖరం మాజీ మంత్రి వర్యులు సూర్యపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హుజూర్ నగర్ లోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో వారి పేరున ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం పాత బస్టాండ్ దగ్గర అమరవీరుల స్తూపం సెంటర్ లో కేక్ కట్ చేసి జగదీష్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు తర్వాత ప్రభుత్వా ఏరియా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసినారు.

అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నమైన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమమే ఊపిరిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమ నిర్మాణంలో పనిచేశారన్నారు అనంతరం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు మంత్రిగా ఉండి 4వేల మెగా వాట్స్ సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్లాంటు పరిపాలన కేంద్రీకరణలో భాగంగా యాదాద్రి భువనగిరి సూర్యాపేట నూతన జిల్లాల ఏర్పాటు మూడు జిల్లాల్లో మెడికల్ కళాశాల ఏర్పాటు యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం కొత్త జిల్లాల్లో నూతన కలెక్టరేట్లు ఎస్పీ ఆఫీసులు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలను పట్టిపీడిస్తున్న ఫ్లోరిన్ భూతాన్ని తరిమి వేయడానికి ఇంటింటికి కృష్ణా జలాలను అందించడం ద్వారా వారిలో ఉన్న గొప్ప మానవీయ కోణాన్ని యావత్ తెలంగాణ సమాజం అభినందించిందన్నారు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాకు తీసుక వచ్చి తుంగతుర్తి సూర్యపేట కోదాడ నియోజకవర్గాలకు సాగునీరు అందించి జిల్లాలో రెండు లక్షల 50 వేల ఎకరాల కొత్త ఆయకట్టును



సాగులోకి తెచ్చి తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాను తెలంగాణ ధాన్యగారంగా మార్చిన ఘనత జగదీష్ రెడ్డి దక్కుతుందన్నారు అంతేకాక సూర్యాపేట జిల్లా కేంద్రాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణ స్థాయిని పెంచారు అన్నారు 2023లో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన సూర్యాపేట నుండి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించడమే గాక ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్టీకి పెద్దదిక్కుగా నాటి ఉద్యమ సమయం నుండి నేటి ప్రతిపక్ష పార్టీ వరకు పార్టీ క్యాడర్ ను నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు అన్నారు రానున్న రోజుల్లో జగదీశ్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతోని నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో ఉండాలని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ కే.ఎల్.ఎన్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబీ సారెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచులు అన్నెం శిరీష కొండారెడ్డి గుజ్జుల సుజాత అంజిరెడ్డి కీత జయమ్మ ధన మూర్తి గల్లా సైదులు అద్దంకి సైదీశ్వరరావు షేక్ అలీ పల్లె నాగిరెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు రెక్కల శాంబిరెడ్డి రామిశెట్టి రాము పారేపల్లి నరసింహారావు మండల నాయకులు సామల మట్టారెడ్డి తోట బిక్షం మల్లెపల్లి నరసింహారావు కాసర్ల నాగేశ్వరరావు సాతులూరు వెంకటేశ్వర్లు లక్క వెంకన్న పంగ నరసింహారావు చంద్రగిరి రాము గిన్ రెడ్డి వెంకట్ రెడ్డి మేరుగా గురవయ్య రవీందర్ అల్వాల తమ్మిశెట్టి జయరా%ఎ% నరేష్ చంటి వసంత్ కొరివిరయ్య సత్యనారాయణ రాజశేఖర్ వెంకటేష్ నాగరాజు దుండిగల్ మల్లేష్ చామకూర అంజి ,భాస్కర్ తోరక నరసింహారావు పల్లె సంతోష్ రెడ్డి వినాయక రావు భూతం గిరి ఎస్కే సైదా రాము మహేష్ దుర్గ ప్రసాద్ వేముల అఖిల్ యూత్ నాయకులు సుందరయ్య భాస్కర్ రెడ్డి కృష్ణమోహన్ గండు సైదులు మాడుగుల పరశురాం దగడు గోపి లోకేష్ బాబు దుగ్గి నరసింహారావు రాము చడపంగు వెంకటేశ్వర్లు ఎండి ముజీబ్ రమేష్ సుధీర్ రెడ్డి ఉదయ్ భాస్కర్ మహమ్మద్ ఆకుల పుల్లయ్యసుందర్ దశరథ వంశీ రత్నశ్రీ రహిమా బేగం పెద్ద పుష్ప ఉష ప్రతి కంఠం భారతి జూలకంటి రామలక్ష్మమ్మ లక్ష్మి నాగమణి భవాని పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు

### 2013 భూ సేకరణ చట్ట ప్రకారం న్యాయం చేయాలి

### సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి పగడాల యాదయ్య

చేవెళ్ల... జూలై 18(వాయిస్ టుడే) చేవెళ్ల డివిజన్ సీపీఎం కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన ఎన్కెపల్లి రైతుల 14వ రోజు రిలే దీక్షలకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎంకేపల్లి వార్డులో సర్వేనెంబర్ 180 లో 99.14 ఎకరాల భూమిని ప్రభుత్వం ప్రైవేట్ గోశాలకు కేటాయించడానికి తీవ్రంగా వ్యతిరేకించారు. తరతరాలుగా ఆ భూమిని నమ్ముకుని జీవనాధారం పొందుతున్న పేదలు, బడుగు బలహీన వర్గాల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లాలో పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను కాంగ్రెస్ ప్రభుత్వం రాబందుల లాక్కొని బడా కార్పొరేట్లకు అప్పజెప్పాలని చూస్తుందని అదే బలిసిన వారి జోలికి వెళ్లడం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పోరంపోగు, చెరువు శిఖం ఇలా అనేక ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు కబ్జాలు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. అలాంటి రియల్ ఎస్టేట్ బ్రోకర్ల దగ్గరికి రెవెన్యూ యంత్రాంగం పోకుండా పేదలు,దళితులు సాగు చేసుకుంటున్న, భూమిని లాక్కోవాలని చూస్తే, సిపిఎం ఎర్రజెండా చూస్తూ ఊరుకోదని,పేదలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ పటేల్ పట్వారిలకు, దేశ్ముకులకు వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వాన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం వల్ల పేదలకు, దళితులకు రెండు ఎకరాలు, మూడెకరాల భూమి వచ్చిందని, ఫలితంగా పేదలు ఆ భూములపై జీవనాధారం కొనసాగిస్తుంటే నేటి కాంగ్రెస్



ప్రభుత్వం పేదల భూములు లాక్కొని ప్రైవేట్ గోశాలలకు అప్పజెప్పడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. గోవులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఆ గోవులను ఎన్కేపల్లి పేద రైతులకు దానం చేస్తే వారే వాటి పోషణ చూసుకుంటారని అన్నారు. గోశాల పేరుతో పేదల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని రెవెన్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్, జగదీష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్,కారత్ సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ సిఐటియు మొయినాబాద్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మొయినాబాద్ సిఐటియు మండల నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్,బేగరి అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు చరణ్ గౌడ్, రేష్వంత్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం వాడవాడలా కాలినడకన మంత్రి పొన్నం ప్రభాకర్

### ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి జులై 19 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలతో మమేకమై మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుని పలు సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ వాడటం వల్ల ఎదురయ్యే సమస్యల పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 2004- 25 సర్వేలో జాతీయ స్థాయిలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి 139 వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 150 మున్సిపాలిటీలతో పోటీపడి 9వ ర్యాంకు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంకు పంపిణీ చేస్తున్నామని, పెళ్లిళ్ల శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు. మున్సిపల్ కార్మికులకు కార్యాలయంలో టీ షర్టులు మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి హుస్నాబాద్ సుందరీకరణలో భాగంగా పొట్లపల్లి వెళ్లేదారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. పట్టణంలో సీసీ రోడ్లు, నాలాల నిర్మాణాలు పూర్తికావచ్చాయని, జాతీయ రహదారి పెండింగ్ పనులు పూర్తవుతున్నాయని, వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు



రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు తదితర పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేషెంట్స్ కోరగా 48 గంటల్లోనే ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.